జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాపాలన

6-2-29/3/12, 3వ అంతస్తు, దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004

వివరాలకు సంప్రదించండి : 8886022523



సంపుటి 15 సంచిక 57 విశాఖపట్నం | గురువారం 11 నవంబరు 2021 | 8 పేజీలు | వెల : 5.00


## గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణానికి..

# రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు

- ◆కోస్టల్‌బ్యాటరీ నుంచి ఆర్‌కే బీచ్‌లో రీడెవలప్‌మెంట్ రహదారి నమూనా
- ◆భోగాపురం విమానాశ్రయానికి అనుసంధానం చేస్తూ ప్రత్యేక కారిడార్
- ◆కోస్టల్ బ్యాటరీ నుంచి నేరెళ్ల వలస వరకు మాస్టర్‌ప్లాన్ రోడ్డు అభివృద్ధి
- ◆ఆర్కే బీచ్‌లో 3 కి.మీ మేర బీచ్‌ఫ్రంట్ రీడెవలప్‌మెంట్

విశాఖపట్నం, నవంబర్ 10 ప్రజాపాలన ప్రతినిధి: విశాలమైన సముద్రతీరం.. ఉవ్వెత్తున ఎగిసి పడుతున్న కెరటాలు.. ఆ అలల సవ్వడుల నుంచి మనసును హత్తుకునేలా వీస్తున్న చల్లని చిరు గాలులు. ఆ గాలుల మధ్య నుంచి ప్రయాణం ఎంత బాగుంటుందో కదా.. త్వరలో ఆ అనుభూతులను ఇక్కడే పొందవచ్చు. విశాఖ సాగరతీరం నుంచి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వరకు గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. భౌగోళిక పరిస్థితులకు అనుగుణంగా 40 నుంచి 70 మీటర్ల వెడల్పుతో కోస్టల్ బ్యాటరీ నుంచి భోగాపురం ఎయిర్‌పోర్టు వరకు ప్రత్యేక కారిడార్ ఏర్పాటు కానుంది. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటు నేపథ్యంలో విశాఖ నుంచి



భోగాపురం వెళ్లేందుకు ప్రత్యేక రహదారి నిర్మాణానికి ఒక్కో అడుగు పడుతోంది. ఎన్‌హెచ్-16 ఉన్నప్పటికీ.. పెరుగుతున్న రద్దీ దృష్ట్యా మరో ప్రధాన రహదారి కచ్చితంగా అవసరమని ప్రభుత్వం భావిస్తోంది. ఈ రహదారిని త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నతాధికారులను ఇప్పటికే ఆదేశించారు. ఇందుకు అనుగుణంగా రాజధానికి రాచమార్గంగా కోస్టల్ హైవే నిర్మాణానికి అధికార యంత్రాంగం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ముందుగా భీమిలి నుంచి భోగాపురం విమానాశ్రయం వరకు ఆరు లైన్ల గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మించాలని భావించారు. అయితే నగరానికి అనుసంధానం చేస్తూ ఈ రహదారి ఉండాలన్న ముఖ్యమంత్రి ఆలోచనలతో కోస్టల్ బ్యాటరీ (మిగతా 2లో..)

# వైఎస్సార్ హెల్త్ క్లినిక్స్

## పనులు వేగవంతం చేయాలి: జగన్

### వైద్య ఆరోగ్య శాఖపై సీఎం జగన్ సమీక్ష

అమరావతి,నవంబర్ 10 ప్రజాపాలన ప్రతినిధి: వైఎస్సార్ హెల్త్ క్లినిక్స్ పనులు వేగవంతం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖలో నాడు-నేడు, వైఎస్సార్ హెల్త్ క్లినిక్స్, కంటివెలుగుతో పాటు ప్రాధాన్య కార్యక్రమాలపై తాడేపల్లిలోని తాన క్యాంప్ కార్యాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు. హెల్త్ క్లినిక్స్ పనులకు సంబంధించి ఇప్పటికే ఇవ్వాల్సిన నిధులు ఇచ్చామని అధికారులు తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 10,011 వైఎస్సార్ హెల్త్ క్లినిక్స్ నిర్మాణం ఇప్పటికే 8585 చోట్ల పనులు మొదలయ్యాయన్న అధికారులు

పీహెచ్‌సీల్లో నాడు - నేడు



కార్యక్రమాలు వేగంగా ముందుకు సాగుతున్నాయన్న అధికారులు

డిసెంబర్ నాటికి మరమ్మతు పనులు పూర్తవుతాయన్న అధికారులు

అవసరమైన చోట 146 కొత్త భవనాల నిర్మాణం మార్చి 2022 నాటికి పూర్తిచేస్తామన్న అధికారులు

వీటి నిర్మాణాలు కూడా మరింత వేగంగా పూర్తి చేయాలన్న సీఎం

సీహెచ్‌సీల్లో, ఏరియా ఆస్పత్రుల్లో నాడు - నేడు పనులు చురుగ్గా సాగుతున్నాయన్న అధికారులు

అత్యవసర పనులను ఇప్పటికే పూర్తిచేశామన్న అధికారులు

మిగిలిన పనులుకూడా వేగంగా ముందుకు తీసుకెళ్లాలన్న సీఎం

16 కొత్త మెడికల్‌కాలేజీల్లో పనుల ప్రగతినీ సమీక్షించిన సీఎం

ఇప్పటికే నాలుగు చోట్ల పనులు మొదలయ్యాయని, మిగిలిన చోట్ల నిర్మాణాలకు సన్నాహాలను పూర్తిచేస్తున్నామని తెలిపిన అధికారులు

కర్నూలు జిల్లా నంద్యాల, విశాఖ జిల్లా అనకాపల్లి మెడికల్ కాలేజీ స్థలాలపై కోర్టులో పిటిషన్లు దాఖలు వీటిని త్వరగా పరిష్కరించేలా చూడాలని సీఎం ఆదేశాలు

ఇవికాకుండా 9 చోట్ల జరుగుతున్న సూపర్ స్పెషాల్టీ ఆస్పత్రుల నిర్మాణ పనుల ప్రగతిపైనా సీఎం సమీక్ష

గణనీయంగా పెరిగిన వైఎస్సార్ ఆరోగ్యశ్రీ సేవలు:

2019 జూన్‌కు

(మిగతా 2లో..)



### 18 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు

అమరావతి,నవంబర్ 10 ప్రజాపాలన ప్రతినిధి: ఏపీ అసెంబ్లీ సమావేశాలను ఈ నెల 18 నుంచి నిర్వహించనున్నారు. 18న ఉదయం 10 గంటలకు అసెంబ్లీ ప్రారంభం కానున్నది. ఈ మేరకు గవర్నర్ హరిచందన్ నోటిఫికేషన్ జారీ చేసారు. సమావేశాలు 4నుంచి 5 రోజుల పాటు జరిగే అవకాశం ఉంది.

## ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు..

## వైసీపీ అభ్యర్థులను ప్రకటించిన సజ్జల రామకృష్ణారెడ్డి



అమరావతి, నవంబర్ 10 ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులను వైసీపీ ప్రకటించింది. వైఎస్సార్ కాంగ్రెస్ అధినేత, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిర్ణయం మేరకు ముగ్గురు అభ్యర్థులను వైసీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ప్రకటించారు. శ్రీకాకుళం జిల్లాకి చెందిన పాలవలస విక్రాంత్, కర్నూలు జిల్లా నుంచి ఇషాక్ బాషా, కడప జిల్లా నుంచి డీసీ గోవింద్‌రెడ్డిని ఎంపిక చేసినట్లు సజ్జల తెలిపారు. పాలవలస విక్రాంత్, ఇషాక్ బాషాకు కొత్తగా అవకాశం కల్పించిన పార్టీ తాజాగా మాజీ అయిన డీసీ గోవింద్ రెడ్డికి మరోసారి అవకాశం కల్పించింది. ఇదిలావుంటే, త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు గానూ MLC కోటాలో 3 ఖాళీలు.. ఉండగా, స్థానిక సంస్థల కోటాలో 11 ఖాళీలు.. ఉన్నాయి. అభ్యర్థుల ఎంపికపై వైసీపీ కసరత్తు మొదలుపెట్టింది. అసెంబ్లీ, స్థానిక సంస్థల్లో YCPదే పూర్తి మెజార్టీ ఉండటంతో ఈ 14 స్థానాల్లోనూ విజయం నల్లేరుపై నడకే అని పార్టీవర్గాలు భావిస్తున్నాయి. దాదాపు అన్ని కూడా ఏకగ్రీవం అయ్యే ఛాన్స్ కనిపిస్తుంది. అందుకే క్యాండిడేట్ల ఎంపికపై ఆచితూచి వ్యవహరిస్తోంది హైకమాండ్. అన్ని ఈక్వేషన్స్‌ను పరిగణలోకి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే ఎమ్మెల్యే కోటాలో ముగ్గురి పేర్లను ఖరారు చేసింది. మిగిలిన స్థానిక సంస్థల కోటాలోని 11 స్థానాలకు సంబంధించిన అభ్యర్థుల కోసం పార్టీ అధినేత కసరత్తు చేస్తున్నట్లు వైసీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు.



### కుప్పానికి లోకేశ్.. రెండు రోజుల పాటు ఎన్నికల ప్రచారం

అమరావతి, నవంబర్ 10 ప్రజాపాలన ప్రతినిధి: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కుప్పంలో పర్యటించనున్నారు. గురు, శుక్రవారం ఆయన కుప్పం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. గురువారం ఉదయం 7.30గంటలకు స్థానిక నేతలతో లోకేశ్ సమావేశం కానున్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా కుప్పం మున్సిపాలిటీకి కూడా ఎన్నికలు జరుగుతున్నాయి. ఇప్పటికే అభ్యర్థులు నామినేషన్లు వేశారు. అయితే వైసీపీ నేతలు అక్రమాలకు పాల్పడుతున్నారని టీడీపీ నేతలు అంటున్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు కుప్పం ఎమ్మెల్యేగా ఉండటంతో ఎన్నికలపై ఉత్కంఠ నెలకొంది.

## ప్రధాని మోదీ చేతుల మీదుగా..

# ప్రారంభం కానున్న ఆర్బీఐ కొత్త స్కీం..



ఢిల్లీ, నవంబర్ 10 ప్రజాపాలన ప్రతినిధి: ప్రభుత్వ సెక్యూరిటీ(జీసెక్)ల్లో రిటైల్ ఇన్వెస్టర్ల పెట్టుబడులను ఆహ్వానిస్తూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొన్ని నెలల క్రితం'ఆర్బీఐ రిటైల్ డైరెక్ట్' స్కీం ను ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ పథకాన్ని ఉపయోగించి రిటైల్ పెట్టుబడిదారులు ఆర్‌బీఐ డైరెక్ట్ గిల్ట్ అకౌంట్ తెరచి నేరుగా ప్రభుత్వ సెక్యూరిటీలలో పెట్టుబడులు పెట్టవచ్చు. ఇందుకు ఎలాంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు. ఆర్బీఐ గవర్నర్ శక్తికాంతదాస్ ఈ ఏడాది ఫిబ్రవరిలో ఈ స్కీంను శుక్రవారం (నవంబర్12)న ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధికారికంగా ప్రారంభించనున్నారు.

మార్కెట్లో నిర్మాణాత్మక సంస్కరణ..

కరోనా కారణంగా కుదేలైపోయిన ఆర్థిక రంగాన్ని గట్టెక్కించడమే ప్రధాన లక్ష్యంగా గవర్నర్ శక్తికాంతా దాస్ ఈ స్కీంను ప్రవేశపెట్టారు. అమెరికా, బ్రెజిల్ లాంటి దేశాలు రిటైల్ పెట్టుబడులను పరోక్షంగా అనుమతిస్తున్నాయి. తాజా స్కీంతో భారత్ కూడా ఈ జాబితాలోకి చేరనుంది. తద్వారా ప్రభుత్వ సెక్యూరిటీల్లోకి రిటైల్ ఇన్వెస్ట్‌మెంట్లను అనుమతించిన తొలి ఆసియా దేశంగా గుర్తింపు పొందనుంది. ఆర్బీఐ రిటైల్ డైరెక్ట్ స్కీం ప్రభుత్వ సెక్యూరిటీల మార్కెట్లో అతి పెద్ద నిర్మాణాత్మక సంస్కరణ అని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ఇందులో రిజిష్టర్ చేయాలనుకునే ఇన్వెస్టర్లకు దేశీయంగా ఏదైనా బ్యాంకులో ఎస్‌బీ ఖాతా ఉండాలి. పాన్‌కార్డు, ఈ- మెయిల్ ఐడీ, రిజిష్టర్డ్ మొబైల్ నంబర్ సహాయంతో కేవైసీ ప్రక్రియను పూర్తిచేయవచ్చు. కాగా ఈ పథకం కోసం ప్రత్యేకంగా ఆన్‌లైన్ పోర్టల్‌ను ఆర్బీఐ ప్రారంభించింది.

## ఏపీ ప్రభుత్వ తీరుపై ఉద్యోగ సంఘాల అసంతృప్తి



అమరావతి,నవంబర్ 10 ప్రజాపాలన ప్రతినిధి: సచివాలయం నుంచి ఉద్యోగ సంఘాల నేతలు వెనుదిరిగారు. పీఆర్సీ నివేదిక కోసం 6 గంటల పాటు ఎదురు చూశారు. అయినా ప్రభుత్వం నుంచి స్పందన రాలేదు. దీంతో ప్రభుత్వ తీరుపై ఉద్యోగ సంఘాల నేతలు అసంతృప్తి వ్యక్తం చేశారు. పీఆర్సీ నివేదిక ఇవ్వక పోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఇరు జేఏసీల సమావేశం పెట్టుకుంటున్నామని, కార్యాచరణపై చర్చిస్తామని పేర్కొన్నారు.


మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)

జై భీం,

మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?

అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,

Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004

E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

# పొన్నూరులో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా








పొన్నూరు నవంబర్ 10 ప్రజాపాలన ప్రతినిధి :పేద విద్యార్థులకుఅడ్డంకిగా మారిన జీవో నెంబర్ 42 ను రద్దు చేయాలంటూ ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం జరిగింది.బుధవారం నిడుబ్రోలు పీబీఎన్ కళాశాల విద్యార్థులు,ఎస్ ఎఫ్ ఐ శ్రేణులు కలసి ధర్నా నిర్వహించారు. ఎయిడెడ్ కళాశాలలను ప్రభుత్వం విలీనం నిర్ణయాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు.తొలుత పీబీఎన్ కళాశాల కు చెందిన షుమారు 600 మంది విద్యార్థులు కళాశాల నుండి నిడుబ్రోలు ఆంధ్రాబ్యాంక్ వరకు ర్యాలీగా వచ్చారు. అనంతరం ప్రధాన రహదారి కి అడ్డుగా నిలబడి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అక్కడ షుమారు 20 నిమిషాలు ట్రాఫిక్ నిలిచిపోయిం ది. పలు సంఘాలు విద్యార్థులకు మద్దత్తు పలికాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 42 తీసుకురావటం వల్ల స్థానికంగా ఉన్న పి బి ఎన్ కళాశాల ప్రైవేట్ గా మారుతుందని దీనివల్ల విద్యార్థులపై పెద్ద మొత్తాలలో ఫీజుల భారం పెరుగుతుందన్నారు. పేద విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి నెలకొంటుందని తెలిపారు. రాష్ట్రప్రభుత్వం విద్యా దీవెన వసతి దీవెన ఇస్తున్నాం కదా ఎక్కడికి వెళ్ళినా చదువుకోండి అని అబద్ధపు ప్రచారం ని చేస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు పూర్తి స్థాయిలో విద్యా దీవెన, వసతి దీవెన రావట్లేదని అమ్మ ఒడి ఒక ఇంట్లో ఒక విద్యార్థి వస్తే మరో విద్యార్థి కి రాదని ఓ సి విద్యార్థులకు వసతి దీవెన విద్య దీవెన రావట్లేదని వీళ్ళందరూ ఎయిడెడ్ విద్యాసంస్థలు ఉన్నాయి కాబట్టే చదువుతున్నార న్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని డిమాండ్ చేశారు. పి బి ఎన్ ప్రైవేట్ గా మారితే పొన్నూరు పట్టణంలో గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ఒకటి లేదని పేద విద్యార్థులు అందరూ ఎక్కడికెళ్లి చదవాలనే విషయం ప్రభుత్వం గమనించాలన్నారు. ఇదిలా ఉండగా రాస్తారోకో, ధర్నా చేస్తున్న విద్యార్థులను పోలీసులు అడ్డుకున్నారు. అనుమతులు లేకుండా ధర్నాలు చేయరాదని పోలీసులు పేర్కొన్నారు. వెంటనే వెళ్లిపోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పోలీసులకు విద్యార్థుల మధ్య కొద్దీ సేపు వాగ్వివాదం జరిగింది. ఈ కార్యక్రమంలోసీఐటీయూ జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ,బొనిగల ప్రభుదాసు, నిమ్మకూరి రమేష్,రామబ్రహ్మాచారి కళాశాల విద్యార్థులు పవన్ ,వెంకటేష్, నాగూర్ వలీ, వినోద్ కార్తీక్, తులసి, భవాని తదితరులు పాల్గొన్నారు

## అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు విధిగా పాటించాలి: సిఐ కోమాకుల శివాజీ

గన్నవరం, ప్రజాపాలన ప్రతినిధి : చిన్న అవుటపల్లి ఎంపిటిసి సెగ్మెంట్కు జరగబోవు మధ్యంతర ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థులు విధిగా ఎన్నికల నిబంధనలు పాటించాలని గన్నవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ శివాజీ తెలియజేశారు. ప్రచారానికి విధిగా అనుమతులు తీసుకోవాలని ఓటర్లను మభ్యపెట్టడం భయపెట్టడం చేయరాదని ఎన్నికల సంఘం సూచించిన సమయాలలో మాత్రమే ఎన్నికల ప్రచారం జరుపుకోవాలని కోవిడ్ నిబంధనలు విధిగా పాటించాలని. రాత్రి పది గంటల తరువాత ఏ విధమైన ప్రచారాలు చేయరాదని ఓటర్లకు డబ్బులు మద్యం ఇతర బహుమతులు పంపిణీ చేయడం జరగదు అని సూచించారు. ఆరోగ్యవంతమైన పోటీ మధ్య ఎన్నికలు సజావుగా జరగాలని శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసువారికి సహకరించాలని తెలియజేశారు.ఎన్నికల బందోబస్తు లో భాగంగా ఇప్పటి వరకు గన్నవరం సర్కిల్ పరిధిలో గల ఆయుధాలను జమ చేసుకోవడం జరిగిందని ఇప్పటివరకు 44 మంది చెడు నడత గల వారిని గత ఎన్నికల్లో అలజడులు సృష్టించిన వారిని బైండోవర్ చేసుకోవడం జరిగిందని ఈ ప్రక్రియ ఇంకా కొనసాగుతుందని తెలియజేశారు. ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్న చిన్న అవుటపల్లి అల్లాపురం గ్రామాలలో పికెట్లు ఏర్పాటు చేయడం జరిగిందని పెట్రోలియం విరివిగా జరుగుతుందని ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయడమే ధ్యేయంగా గన్నవరం సర్కిల్ పోలీసులు పనిచేస్తున్నారని తెలియజేశారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఏ విషయం ప్రజలకు తెలియవచ్చినా, తక్షణమే పోలీసువారికి సమాచారం అందించి శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ వారికి సహకరించాలని సూచించారు.

### గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణానికి..

# రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు

(మొదటి పేజీ తరువాయి)

నుంచి నేరెళ్లవలస వరకు ఒక విభాగంగా, అక్కడి నుంచి భోగాపురం వరకు గ్రీన్‌ఫీల్డ్ విభాగంగా విస్తరించేందుకు సమాయత్తమవుతున్నారు.

**కోస్టల్ బ్యాటరీ నుంచి మాస్టర్ ప్లాన్ రోడ్**

బీచ్‌రోడ్డులోని కోస్టల్ బ్యాటరీ నుంచి నేరెళ్లవలస వరకు మాస్టర్‌ప్లాన్ రహదారిగా అభివృద్ధి చేయనున్నారు. ఇప్పటికే ఈ రహదారి నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వం నుంచి అనుమతి లభించింది. ఏపీ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, జీవీఎంసీ సహకారంతో వీఎంఆర్‌డీఏ 49 కిలోమీటర్ల మేర రహదారిని అభివృద్ధి చేయనుంది. ఆయా ప్రాంతాల పరిస్థితులను బట్టి.. రహదారి నిర్మాణం చేపట్టాలని డీపీఆర్‌లో స్పష్టం చేశారు. కోస్టల్ బ్యాటరీ నుంచి కైలాసగిరి రోప్‌వే వరకు 40 మీటర్ల రహదారిగా, రోప్‌వే నుంచి జోడుగుళ్ల పాలెం వరకు 45 మీటర్లు, జోడుగుళ్లపాలెం నుంచి నేరెళ్లవలస వరకు 60 మీటర్ల రహదారిగానూ అభివృద్ధి చేయనున్నారు. కోస్టల్ బ్యాటరీ నుంచి పార్క్ హోటల్ వరకు రూ. 116.71 కోట్లతో బీచ్‌ఫ్రంట్ రీడెవలప్‌మెంట్‌లో భాగంగా అభివృద్ధి చేసేందుకు జీవీఎంసీ సమాయత్తమవుతోంది. సీఆర్‌జెడ్ అనుమతులు రాగానే పనులు ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది. పార్క్‌హోటల్ నుంచి వీఎంఆర్‌డీఏ మిగిలిన పనులకు శ్రీకారం చుట్టనుంది.

**భీమిలి బీచ్‌రోడ్డు 49 కిలోమీటర్లు.. 55 నిమిషాలు**

మొత్తంగా విశాఖ నుంచి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వరకు తీరం వెంబడి ఈ రహదారి నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. మొత్తం 49 కిలోమీటర్ల 6 నుంచి 8 లైన్ల రోడ్డు నిర్మాణం సాగనుంది. ఈ రహదారి వెంబడి అవకాశం ఉన్న చోట ఇండ్రస్టియల్ పార్కులు, ఐటీ పార్కులు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. ఈ రహదారి వెంబడి ప్రభుత్వ భూమి ఎంత ఉంది.. సాధ్యాసాధ్యాలపై నాలుగు బృందాలను ఏర్పాటు చేసి సర్వే నిర్వహించింది.ప్రస్తుతం రెవెన్యూ రికార్డుల ప్రకారం భీమిలి నుంచి భోగాపురం విమానాశ్రయం వరకు 714.60 ఎకరాల ప్రభుత్వ భూమి



ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఎలాంటి వంపులు లేకుండా ప్రయాణం కాస్తా సాఫీగా సాగేలా 90 డిగ్రీల కోణంలో రోడ్డు నిర్మాణం చేపట్టాలని భావిస్తున్నారు. భీమిలి నుంచి భోగాపురం వరకు 60 నుంచి 70 మీటర్ల విస్తీర్ణంతో రహదారి నిర్మాణం సాగించాలని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. 49 కిలోమీటర్ల ప్రయాణం కేవలం 55 నిమిషాల్లో వెళ్లేలా ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మించాలని ఆలోచన చేస్తున్నారు.

**మాస్టర్‌ప్లాన్‌లో పొందుపరిచాం**

విశాఖ నుంచి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం మెయిన్ గేట్ వరకు 49 కిలోమీటర్ల కోస్టల్ హైవే నిర్మాణం జరగనుంది. బంగాళాఖాతం వెంబడి ఈ కోస్టల్ హైవే నిర్మాణం జరగనున్న నేపథ్యంలో... వాతావరణ పరిస్థితులు, వాటిని తట్టుకోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపైనా నిపుణులతో అధ్యయనం చేస్తున్నాం. కమిషనర్ సూచనల మేరకు ఆర్ అండ్ బీ అలైన్‌మెంట్‌తో మాస్టర్‌ప్లాన్%--%2041లో ఈ రహదారిని పొందుపరిచాం. ప్రాజెక్ట్ అంచనా వ్యయం, నిధుల సమీకరణ మొదలైన అంశాలనీ ప్రభుత్వం పరిశీలించనుంది. ఎలాంటి వంపులు లేకుండా పూర్తిస్థాయిలో రోడ్డు నేరుగా ఉండాలని ఉన్నతాధికారులు భావిస్తున్నారు. ఇందుకోసం డైమండ్ సర్క్యూట్ ఆకారంలో రోడ్డును నిర్మించాలన్న ప్రతిపాదన కూడా ఉంది.

**– సురేష్‌కుమార్, వీఎంఆర్‌డీఏ చీఫ్ అర్బన్ ప్లానర్**

# వైఎస్సార్ హెల్త్ క్లినిక్స్

## పనులు వేగవంతం చేయాలి: జగన్

(మొదటి పేజీ తరువాయి)

ముందు ఆరోగ్య శ్రీ కింద ఉన్న వైద్య ప్రక్రియలు 1059
2019 జూన్ తర్వాత 2446 వైద్య ప్రక్రియలకు పెంపు
2019 జూన్‌కు ముందు ఆరోగ్యశ్రీ కింద ఉన్న కవరేజీ ఆస్పత్రులు 919, తర్వాత 1717 ఆస్పత్రులకు పెంపు.
కొత్తగా 3,18,746 మందికి ఆరోగ్యశ్రీ కింద లబ్ధి
2019 జూన్‌కు ముందు ఆరోగ్య శ్రీద్వారా సగటున రోజుకు లబ్ధి 1570 మందికి జరిగితే.. ప్రస్తుతం 3300 మందికి లబ్ధి.
బధిర, మూగ వారికి పూర్తి ఖర్చులతో శస్త్రచికిత్సలు.
ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయిన రోజునే ఆరోగ్య ఆసరా కింద డబ్బు చెల్లింపు.
ఇప్పటివరకూ 7,82,652 మందికి ఆరోగ్య ఆసరా కింద రూ. 439.4 కోట్లు చెల్లింపు
శస్త్రచికిత్స చేయించుకున్నవారికి విశ్రాంతి సమయంలో ఆరోగ్య ఆసరా కింద రోజుకు రూ. 225లు ఇస్తున్న ప్రభుత్వం.
కాన్సర్ రోగులకూ పూర్తిస్థాయిలో ఉచితంగా ఆరోగ్యశ్రీ కింద వైద్యం అందించాలన్న నిర్ణయం అమల్లోకి తెచ్చామని, దీన్ని పటిష్టంగా అమలు చేయాలన్న సీఎం.
వైఎస్సార్ కంటి వెలుగుపైనా సీఎం సమీక్ష
ఇంతకుముందు ఎవరైనా పరీక్షలు చేయించుకోనివారికి పరీక్షలు చేయించాలన్న సీఎం
కంటి సమస్యలు గుర్తించిన వారికి కళ్లజోడు ఇవ్వాలని, అవసరమైనవారికి శస్త్రచికిత్సలు చేయించాలన్న సీఎం
కంటి వెలుగు కార్యక్రమాన్ని పూర్తిచేయాలని సీఎం ఆదేశాలు
దీనికోసం ఒక వారంరోజులపాటు డ్రైవ్ నిర్వహించాలన్న సీఎం
ఇప్పటికే 66,17,613 మంది పిల్లలకు పరీక్షలు చేశామని, వారిలో 1,58,227 మంది కంటి అద్దాలు ఇచ్చామని తెలిపిన అధికారులు
60 ఏళ్ల పైబడ్డ వారికి 13,58,173 మందికి పరీక్షలు చేశామన్న అధికారులు
ఇందులో 7,60,041 మందికి కంటి అద్దాలు ఇవ్వాల్సి ఉండగా 4,69,481 మందికి కంటి అద్దాలు ఇచ్చామన్న అధికారులు, మరో 1,00,223 మందికి శస్త్రచికిత్సలు



చేయించామన్న అధికారులు. మరో 26,437 మందికి కాటరాక్ట్ సర్జరీలు చేయించాలన్న అధికారులు
కోవిడ్ పరిస్థితులు కారణంగా కంటివెలుగు కార్యక్రమానికి అవాంతరాలు ఏర్పడ్డాయన్న అధికారులు.
కంటి వెలుగు కార్యక్రమాన్ని విలేజ్ హెల్త్ క్లినిక్స్‌కు, 104కు అనుసంధానంచేసి.. నిరంతర ప్రక్రియగా కొనసాగించాలన్న సీఎం.
హెల్త్ హబ్స్ ఏర్పాటుపైనా సీఎం సమీక్ష
వైద్యంకోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడే అందుబాటులో అత్యాధునిక వైద్యం
జిల్లా కేంద్రాలు, కార్పొరేషన్లలో ఏర్పాటు కానున్న హెల్త్ హబ్స్
మొత్తం 16 చోట్ల ఏర్పాటు కానున్న హెల్త్ హబ్స్
ఇప్పటికే 13 చోట్ల స్థలాలు గుర్తింపు జిల్లాలో స్పెషాల్టీ సేవల అవసరం మేరకు ఏర్పాటు కానున్న హెల్త్ హబ్స్
కోవిడ్ నియంత్రణ, నివారణ, వ్యాక్సినేషన్‌పై సీఎంకు వివరాలందించిన అధికారులు
మొత్తం పాజిటివ్ కేసులు 3366
పాజిటివిటీ రేటు 0.7 శాతం
పాజిటివిటీ రేటు 0 నుంచి 2 లోపు ఉన్న జిల్లాలు 12
పాజిటివిటీ రేటు గణనీయంగా తగ్గిందన్న వైద్య ఆరోగ్యశాఖ అధికారులు
2 కంటే పాజిటివిటీ రేటు ఎక్కువగా ఉన్న జిల్లా 1
అందుబాటులో ఉన్న మొత్తం ఆక్సిజన్ కాన్సంట్రేటర్స్ 23,457
అందుబాటులో ఉన్న ఆక్సిజన్ డీ-టైప్ సిలిండర్లు 27,311
ఆక్సిజన్ జనరేషన్ (పీఎస్ఏ) ప్లాంట్లు మొత్తం 140
15 డిసెంబరు నాటికి పీఎస్ఏ ప్లాంట్లు ఏర్పాటు పూర్తిచేస్తామన్న అధికారులు
వ్యాక్సినేషన్
సింగిల్ డోసు వ్యాక్సినేషన్ పూర్తయినవారు 1,17,71,458
రెండు డోసుల వ్యాక్సినేషన్ పూర్తయినవారు 2,17,88,482
మొత్తం వ్యాక్సినేషన్ చేయించుకున్నవారు 3,35,59,940
మొత్తం వ్యాక్సినేషన్ కోసం ఉపయోగించిన డోసులు 5,53,48,422

ఈ సమీక్షా సమావేశానికి ఉపముఖ్యమంత్రి (వైద్య ఆరోగ్యశాఖ) ఆళ్ల కాళీ కృష్ణ శ్రీనివాస్, సీఎస్ డాక్టర్ సమీర్ శర్మ, వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్, వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి (కోవిడ్ మేనేజిమెంట్ అండ్ వ్యాక్సినేషన్) ఎం రవిచంద్ర, ఆర్థిక శాఖ కార్యదర్శి ఎన్ గుల్జార్, 104 కాల్ సెంటర్ ఇంఛార్జి ఎ బాబు, ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ కాటమనేని భాస్కర్, వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి జీఎస్ నవీన్‌కుమార్, ఏపీఎంఎస్ఐడీసీ వీసీ అండ్ ఎండీ డి మురళీధర్‌రెడ్డి, ఏపీవీవీపీ కమిషనర్ డాక్టర్ వి వినోద్ కుమార్, ఏపీఐఐసీ వీసీ అండ్ ఎండీ జేవియన్ సుబ్రమణ్యం ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# చంద్రబాబు స్టైల్ మార్చారా...?



గుంటూరు, నవంబర్ 10, :ప్రతిపక్షంలోకి వచ్చాక చంద్రబాబు స్టైల్ మారిందా? అధికారంలో ఉండగా దర్శన భాగ్యమే గగనంగాడే పరిస్థితి. అలాంటిది ప్రతిపక్షంలోకి వచ్చాక నేరుగా కార్యకర్తలతో ఫోన్-ఇన్ కార్యక్రమాలు నడిపించేస్తున్నారట. ప్రతి రెండు రోజులకోసారి క్షేత్ర స్థాయిలో ఉండే సామాన్య కార్యకర్తలతో మాట్లాడుతున్నారట చంద్రబాబు. ఇక ప్రత్యేక పరిస్థితుల్లో అయితే, రోజుకు ఇద్దరు ముగ్గురితో మాట్లాడుతోన్న సందర్భాలూ ఉంటున్నాయట. ఈ మార్పు మంచిదే. కానీ అది శాశ్వతంగా ఉంటుందా..? అని పార్టీ వర్గాలు గుసగుసలాడుకుంటున్నాయి. అధికారంలో ఉన్నప్పుడు ఒకలాగా.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరోలా ఉండడమనేది రాజకీయ పార్టీల నేతలకు.. సర్వసాధారణమైన అంశమే. ఆయా ఆ పార్టీ.. ఈ పార్టీ అని తేడా లేకుండా అన్ని పార్టీల్లోనూ.. ఆయా నేతల గురించి.. ఆ పార్టీల అధినాయకుల గురించి చర్చించుకుంటూనే ఉంటారు. ఇక తెలుగుదేశం పార్టీలో అయితే ఇది రోటీన్ వ్యవహారంగా కన్పిస్తుంది. అధికారంలో ఉన్నప్పుడు ఒకలాగా.. ప్రతిపక్షంలో ఉంటే మరోలా కార్యకర్తలతో వ్యవహరించడం తెలుగుదేశాధినేత చంద్రబాబుకు అలవాటే. ప్రస్తుతం షరా మామూలుగానే తన పంథాను మార్చారు చంద్రబాబు.అయితే గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ.. ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబులో తేడా బాగా కన్పిస్తోందట. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కార్యకర్తలు.. పార్టీ నేతలు గురించి పదే పదే ప్రస్తావించేవారని.. వాళ్లకి రెగ్యులర్‌గా అప్పాయింట్మెంట్‌లు ఇచ్చేవారని.. కానీ ఇప్పుడు ఆ స్టైల్ మార్చేసి, మరింత దగ్గరయ్యేలా బాబు వ్యవహరిస్తున్నారనట.ముఖ్యంగా ప్రస్తుత ప్రతిపక్ష పాత్రలో కార్యకర్తలతో.. క్షేత్ర స్థాయిలో పని చేసే నేతలతో చంద్రబాబు నేరుగా టచ్‌లోకి వెళ్లిపోతున్నారట. ఏదైనా ఇబ్బంది క్షేత్ర స్థాయిలో ఓ కార్యకర్తకు వస్తే వెంటనే సదరు కార్యకర్తకు ఫోన్ చేసి మాట్లాడేస్తున్నారట. తాజాగా తూర్పు గోదావరి జిల్లా కాచవరంలో ఓ మహిళా కార్యకర్తకు నామినేషన్ వేసే విషయంలో ఇబ్బంది ఎదురైతే ప్రెస్ మీట్ నుంచే నేరుగా ఫోన్ చేసి మాట్లాడారు. అండగా ఉంటానని చెప్పుకొచ్చారు. అలాగే కుప్పంలో దాడికి గురైన రమేష్ అనే కార్యకర్తకు అదే విధంగా ఫోన్ చేసి పరామర్శించారు.అయితే ఇదేదో స్థానిక ఎన్నికల సందర్భంగా జరిగిన వ్యవహారం కాదట.. చంద్రబాబు రెగ్యులర్‌గానే ఈ తరహాలో నేరుగా కార్యకర్తలకు టచ్‌లోకి వెళ్తున్నారట. చంద్రబాబు ఈ తరహాలో నేరుగా కార్యకర్తలతో టచ్‌లోకి వెళ్లడంతో పార్టీలో ఆసక్తికర చర్చ జరుగుతోంది. ఇదేదో అధికారంలో ఉన్నప్పుడు చేసి ఉంటే పరిస్థితి ఇక్కడి దాకా వచ్చేది కాదు కదా అంటున్నాయి పార్టీ వర్గాలు. అధికారంలోకి ఉన్నప్పుడు టచ్‌మీ నాట్ అన్నట్టు ఉండడం దేనికి..? అధికారం కొల్పోయాక.. కీప్ ఇన్ టచ్ అంటూ ఫోన్లు చేయడం దేనికంటూ గుసగుసలు పోతున్నారు.ఇంతా చేస్తున్నా.. పార్టీ కార్యకర్తల్లో మాత్రం ప్రతిపక్షంలో ఉన్నాం కాబట్టే ఎక్కడా లేని ప్రేమ, ఆప్యాయత, అనురాగాలు చూపిస్తూ?. నేరుగా ఫోన్లు చేస్తున్నారని.. పార్టీ అధికారంలోకి వస్తే మాతో ఈ విధంగా ఉండగలరా అనేది అనుమానమేనని అంటున్నారట. అవసరం వచ్చినపుడు ఒకలా, అవసరం లేనప్పుడు మరోలా ఉండటం వల్ల అధినేతలకు క్రెడిబులిటీ సమస్య వస్తుందని చర్చించుకుంటున్నారట తమ్ముళ్లు. తమని కరివేపాకులా చూడకుండా ఉంటే బాగని ఆశిస్తున్నారట. కార్యకర్తలు ఏమనుకున్నా.. ఎలా అనుకున్నా.. చంద్రబాబులో ప్రస్తుతం వచ్చిన మార్పు.. శాశ్వతంగా ఉంటే బాగుంటుందని అనుకుంటున్నారట పార్టీ నేతలు. మరి చంద్రబాబు అలా ఉంటారా..?







## దేశభక్తి, భక్తి గీతాల పాటల పోటీలలో, ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు

చీరాల(ఒంగోలు) నవంబర్ 10 ప్రజాపాలన ప్రతినిధి: : రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న, రోటరీ యువజనవారోత్సవాలలో భాగంగా, చీరాల రోటరీ క్లబ్ మరియు ఇన్నర్‌వీల్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో, రోటరీ సామాజిక భవనం నందు, చీరాల రోటరీ మరియు ఇన్నర్ వీల్ క్లబ్ ల సంయుక్త ఆధ్వర్యంలో రోటరీ సామాజిక భవనం నందు, 4వ రోజు, దేశభక్తి / స్ఫూర్తి గీతాలు అనే అంశంపై, పాటల పోటీలు జరిగినవి. 61 మంది విద్యార్థినీ, విద్యార్థినులు పాల్గొన్నారు. న్యాయ నిర్ణేతలుగా తడవర్తి విజయలక్ష్మి, కొమ్మూరి విజయ, గుగ్గిలం లలిత కుమారి వ్యవహరించారు. దేశభక్తి, భక్తి గీతాల పాటల పోటీలను, ఇన్నర్ వీల్ క్లబ్ ప్రతినిధులు నళిని, తడవర్తి విజయలక్ష్మి, కొమ్మూరి విజయ, గుగ్గిలం లలిత కుమారి లుపర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ ఆఫ్ చీరాల అధ్యక్షులు దోగుపర్తి వెంకట సురేష్, సెక్రటరీ పోలుదాసు. రామకృష్ణ, చీరాల ఇంజనీరింగ్ కళాశాల ల సీఈవో వలివేటి మురళీకృష్ణ, యం. వి. రామారావు, ఉమామహేశ్వరరావు, పి. నళిని, కోడూరి ఏకాంబరేశ్వరబాబు, రోటరీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వేతనాల సమస్యను త్వరితగతిన పరిష్కరించాలి - సి.ఐ.టి.యు.నాయకులు ఎం.వసంతరావు



చీరాల(ఒంగోలు) నవంబర్ 10 ప్రజాపాలన ప్రతినిధి: : పంచాయతీ కార్మికుల వేతనాల సమస్యను, త్వరితగతిన పరిష్కరించాలని సి. ఐ. టి. యు. నాయకులు ఎం. వసంతరావు అన్నారు. ఏపీ గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో, పంచాయతీ కార్మికుల జీతాల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ, చీరాలమండలం ఈపూరుపాలెం పంచాయతీ కార్యాలయం వద్ద, ఎం. వసంతరావు నాయకత్వంలో ధర్నా జరిగింది. కార్మికుల పెండింగ్ వేతనాలను సమస్యను వెంటనే పరిష్కరించాలని, ప్రతినెలా వేతనాలు ఇచ్చేవిషయంలో కార్మికులని ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో కుంగ్ ఫు కరాటే టోర్నమెంట్ : నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రమణ్యం



చిలకలూరిపేట : (ప్రజా పాలన ప్రతినిధి) ఈ నెల నవంబర్ 14 నిర్వహించడం గర్వకారణం అని నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం తెలిపారు. చిలకలూరిపేట లో మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పేరుతో ఇంటర్నేషనల్ కుంగ్ ఫు కరాటే పోటీలు న్యూ మాంక్స్ కుంగ్ ఫు ఆంధ్రప్రదేశ్ గ్రాండ్ మాస్టర్ ఎస్కె కమాల్ భాషా నిర్వహిస్తున్నారని, 18 రాష్ట్రాలకు చెందిన మార్షల్ ఆర్ట్స్ విద్యార్థులు తరలిరావడంతో చిలకలూరిపేట ఖ్యాతి దేశవ్యాప్తం అవనుందని తెలిపారు. సెమి అర్బన్ లో జాతీయ స్థాయిలో టోర్నీ నిర్వహిస్తున్న ఘనత కమాల్ భాషా కె దక్కుతుందన్నారు. విజయవంతం చేసేందుకు ప్రతిఒక్కరు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఐ పి ఎస్ అధికారి చక్రపాణి, ముల్లా కరిముల్లా, టీడీపీ కరిముల్లా, టీడీపీ సమద్ ఖాన్, హెూమ్ గార్డ్ రమేష్, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నిడమానూరి శివ, జి వి రాఘవ పలువురు ప్రముఖులు, పట్టణ ములోని నెహ్రూ నగర్ లోని ముస్లిం కమ్యూనిటీ హాల్ లో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ప్రత్తిపాటి గార్డెన్స్ లో టోర్నమెంట్ జరుగుతుంది అని నిర్వాహకులు తెలిపారన్నారు.

## సమయం వృధా చేయకుండా ఆదర్శం మునిసిపల్ కమిషనర్‌గా పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు: మున్సిపల్ కమిషనర్ డి. రవీంద్ర



చిలకలూరిపేట: (ప్రజాపాలన ప్రతినిధి ) సాధారణంగా కొంత మంది ప్రభుత్వ ఉద్యోగులు ఎప్పుడు ఏ అవకాశం దొరుకుతుందా.. విధులకు సెలవు లభిస్తుందా.. అని ఎదురుచూస్తూ అవకాశం దొరికితే తప్పించుకు తిరుగుతూ ఉంటారు. కొంత మంది మాత్రం తమ విధి నిర్వహణలో బాధ్యతతో ఉంటారు. సమయం వృధా చేయకుండా వీలైనంతవరకూ పనిచేస్తూ అందరిలో మంచి పేరు తెచ్చుకుంటారు. ఆ కోవకు చెందిన వ్యక్తే గుంటూరు జిల్లా చిలకలూరిపేట మున్సిపల్ కమిషనర్ దేవరపల్లి రవీంద్ర. చిలకలూరిపేట మున్సిపల్ కమిషనర్ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రవీంద్ర నిత్యం ప్రజల్లోనే ఉంటూ ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. గత పది రోజులుగా గుంటూరు కార్పొరేషన్ లో ఎన్నికల కమిషన్ అప్పగించిన ఎన్నికల విధులకు హాజరవుతున్నారు. గుంటూరులో నివాసముంటున్న ఆయన తెల్లవారు జాము కంటే ముందే చిలకలూరిపేట చేరుకుంటున్నారు. ఇక్కడ ద్విచక్రవాహనంపై వార్డు పర్యటన చేస్తూ పారిశుధ్య నిర్వహణ మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నారు. ఆ తర్వాత గుంటూరు వెళ్లే ఎన్నికల విధుల్లో పాల్గొంటూ తిరిగి చిలకలూరిపేట వచ్చి ఎక్కడ తన బాధ్యతను నెరవేరుస్తూ క్షణం తీరిక లేకుండా బిజీగా గడుపుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగం అంటే బాధ్యతతో కూడినదని... ప్రజలకు సేవ చేయడమే కర్తవ్యమని నిరూపిస్తూ ముందుకు సాగుతున్నారు.

## యాజమాన్య ధ్రువీకరణ గురించి అవగాహన కల్పించాలి: ఎంపిడిఓ షేక్ మహబూబ్ సుభాని



చందోలు (పిట్టలవానిపాలెం) నవంబర్ 10 ప్రజాపాలన ప్రతినిధి: మండలంలో గతంలో గృహాలు నిర్మించుకున్న వారికి ఆస్థి యాజమాన్య ధ్రువీకరణ గురించి వాలంటీర్లు అవగాహన కల్పించాలని ఎంపిడిఓ షేక్ మహబూబ్ సుభాని పేర్కొన్నారు. ఆస్థి యాజమాన్య ధ్రువీకరణ కార్యక్రమం గురించి మంగళవారం పిట్టలవానిపాలెం మండల పరిధిలోని చందోలు సచివాలయం -2 లో వాలంటీర్లు కు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1984 నుంచి 2011 వరకు పిట్టలవానిపాలెం మండలంలోని చందోలు పంచాయతీలో 534 మంది లబ్ధిదారులు గృహాలు నిర్మించుకున్నారని చెప్పారు. వాలంటీర్లు వారిని గుర్తించి లోన్ డబ్బులు కట్టాల్సిన వారికి వన్ సెటిల్ మెంట్ కింద రూ. 10 వేలు ప్రభుత్వానికి చెల్లిస్తే ఆస్థి యాజమాన్య ధ్రువ పత్రం లబ్ధి దారునికి ఇవ్వడం జరుగుతుందని వారికి తెలియజేస్తూ వాలంటీర్లు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ ప్రసాద్, మండల అధ్యక్షులు బాజీ, రాష్ట్ర రహదారుల డైరెక్టర్ అహమ్మద్ హుస్సేన్, సర్పంచ్ గౌరీదేవీ విజయకుమారి మునీర్, ఎంపీటీసీ లు, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసరావు, వీరేంద్రబాబు, వీఆర్వోలు అరుణ, అమానుల్లా, మరియు సచివాలయం సిబ్బంది, వాలెంటర్లు తదితరులు పాల్గున్నారు.

## మొక్కలు నాటండి.... పర్యావరణాన్ని కాపాడండి: మున్సిపల్ చైర్పర్సన్ షేక్ రఫాని



చిలకలూరిపేట:నవంబర్ 10 ప్రజాపాలన ప్రతినిధి: పురపాలక సంఘం ఆధ్వర్యంలో క్లిన్ ఆంధ్రప్రదేశ్ మరియు జగనన్న పచ్చ తోరణం కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా క్లిన్ అండ్ గ్రీన్ చిలకలూరిపేట కొరకు స్థానిక విట్ పాఠశాలనందు సుమారు (జామ, తులసి,గోరింటాకు, గానుగా, తురాయి ) సుమారు 200 మొక్కల ను విద్యార్థుల కు పంపిణీ చేయడమైనది. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ షేక్. రఫాని మాట్లాడుతూ మొక్కల ను నాటి సంరక్షించబడిన విద్యార్థుల కు పురపాలక సంఘం తరపున బహుమతులు అందజేయబడునని తెలియజేశారు. పర్యావరణంలో చెట్ల యొక్క ప్రాముఖ్యతను సమాజంలో అందరూ గుర్తించారు. కానీ నరుకుతున్న చెట్లు, ఒక్కరోజులో పెరిగినవి కావు. ఏళ్ల నాటి నుండి మొక్కలుగా పెరిగి, పెరిగి చెట్లుగా ఎదిగి పెద్ద పెద్ద వృక్షాలుగా మారాయి. అటువంటి చెట్లు తొలగించే సమయానికి ఒక చెట్టుకు కనీసం పది మొక్కలు నాటి, వాటిని పెంచే ప్రయత్నం చేస్తే, అటువంటి చెట్లు భవిష్యత్తులో మానవ మనుగడకు అవసరమైనన్ని తయారుకాగలవు కావున మొక్కలు పెంచడానికి ఎవరికి మినహాయింపు లేదని ప్రతి ఒక్కరూ గుర్తించాలిని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్. రఫని ,సానిటరి ఇన్స్పెక్టర్ షేక్. ఇస్మాయిల్, కౌన్సిలర్స్ కరిముల్లా ,యూసుఫ్ ,బేరింగ్ మౌలాలి , బిట్ర రాజేంద్ర స్టేట్ ముస్లిం మైనారిటీ వెల్ఫేర్ బోర్డ్ డైరెక్టర్ దరియా వలి ,కో ఆప్షన్ సభ్యులు మస్తాన్ రావు,బాజీవలి మరియు స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు..

## గవర్నమెంట్ లోనికి విలీనంపై అధ్యాపకుల హర్షం

### దళిత్ ఎడిట్ కాలేజ్ టీచర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ డా. కాకాని సుధాకర్



రాజమహేంద్రవరం, నవంబర్ 10 ప్రజాపాలన ప్రతినిధి: ఎయిడెడ్ డిగ్రీ కళాశాలల లో పనిచేస్తున్నఅధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని ప్రభుత్వ కళాశాల్లో కి విలీనం చేసే ప్రక్రియలో భాగంగా ఇచ్చిన జి ఓ నెం .42 ని స్వాగతిస్తున్నామని డాక్టా జనరల్ సెక్రటరీ డా,, కాకాని.సుధాకర్ మాట్లాడుతూ విలీన ప్రక్రియలో ప్రభుత్వము అందరి ఆమోదం తీసుకొని పారదర్శకంగా అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని ప్రభుత్వం విలీనం చేసిందని స్పష్టం చేశారు రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల లో బుధవారం ప్రభుత్వం లోకి విలీనం చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వమునకు అధ్యాపకులందరు సమావేశం నిర్వహించి ధన్యవాదములు తెలియచేస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఎయిడెడ్ నుండి ప్రభుత్వం లోకి రావడం వలన చాలా సదుపాయాలు కలిగాయని వివరించారు హెల్త్ కార్డులు,ఎ పి జి ఎల్ ఐ,పి ఎఫ్, గెజిటెడ్ హెూదా మొదలైనవన్నీ సమకూరాయని తెలియచేశారు. ఎయిడెడ్ ను పరి రక్షించాలని కొంతమంది చేసే ఆందోళనలో నిజం లేదని అవి నిజాయితీ లేని నిరసనలనీ వారు వివరించారు .ఈ విలీన ప్రక్రియ వల్ల ప్రభుత్వ కళాశాలలు బలోపేతం అవ్వడమే కాకుండా విద్యార్థులకు నైపుణ్యమైన విద్య ఉచితముగా అందుతుందని తెలియచేశారు .విద్యా,వైద్యం ప్రభుత్వమే నిర్వహించా లను కోవటం గొప్ప విషయమని దానిని వ్యతిరేకించటం సరైన విధానం కాదని వారు ఖండించారు..ఈ కార్యక్రమంలో డా,, కె.సురేష్ ఫిజిక్స్, డా,, యం.రామకృష్ణ, ఫిజిక్స్, డా. జే. సురేష్ కె మి స్ట్రీ ,, డా,,భవాని ఆంగ్లం, డా,,సుజాత, డా, పుష్పమ్మ , డా,, ప్రిస్కిల్ల తెలుగు విభాగం,దా,,ప్రసాద్, డా ఉదయ్ శ్రీ, డా, బి. వెంకటే శ్వ ర్లు ఫిజిక్స్ డా,విజయ శాంతి కెమిస్ట్రీ , డా,,శ్రీనివాస్, జియోగ్రఫీ, డా,, నవీన్ మాథ్స్ మొదలైన అధ్యాపక , అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆకివీడు ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే గ్రంధి



భీమవరం, నవంబర్ 10 (ప్రజాపాలన ప్రతినిధి) : త్వరలో జరగనున్న ఆకివీడు నగర పంచాయతీ ఎన్నికలలో బ ం ద్ర వా ం ం శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజుతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఆకివీడు 17వ వార్డులో ఆయన మంత్రితో కలిసి ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు వైసిపి అభ్యర్థులను గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వారివెంట ఉంగుటూరు, గోపాలపురం శాసనసభ్యులు పుప్పాల వాసుబాబు, తలారి వెంకట్రావు, మాజీ శాసనసభ్యులు పాతపాటి సర్రాజు, డిసిసిబి చైర్మన్ పివిఎల్ నరసింహరాజు, ఉండి నియోజకవర్గ ఇంచార్జ్ గోకరాజు రామం, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, వైసిపి నాయకులు తోట భోగయ్య, నామన మహేష్, కొట్టి కుటుంబరావు, చిన్న మిల్లి వెంకటరాయుడు, బండి శక్తిశ్వర సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే బండారు



నరసాపురం, నవంబర్ 10 (ప్రజాపాలన ప్రతినిధి) : త్వరలో జరగనున్న ఆకివీడు నగర పంచాయతీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల విజయాన్ని కోరుతూ నర్సాపురం మాజీ శాసనసభ్యులు బండారు మాధవనాయుడు బుధవారం ఆకవీడు పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా మాధవనాయుడు ఆకివీడు 19వ వార్డు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అడపా వెంకట సత్యనారాయణ(అబ్బులు) ను గెలిపించాలని వార్డు ప్రజలను కోరుతూ ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట భీమవరం మాజీ ఎ.ఎం.సి. చైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు, పార్టీ నాయకులు చిటికెల రామ్మోహనరావు, రేవు ప్రభుదాస్, పోలిశెట్టి సత్తిబాబు, అయితం టాన్ చందు, కొండేటి శ్రీను, పులపర్తి దత్తు, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మొండితోక అరుణ్ కుమార్



విజయవాడ నవంబర్ 10 ఇది ప్రజాపాలన:విజయ వాడలోని ఎస్పీ కార్యాలయంలో కృష్ణాజిల్లా ఎస్పీ సి ద్ధార్థ కౌశల్ ని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ డా క్టర్ మొండితోక అరుణ్ కుమార్ బుధవారం మ ర్యా దపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారుఅనం తరం పల అంశాలపై కొద్దిసేపు ఆయనతో చర్చించారు.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 11, నవంబరు 2021

## ఘర్షణ సరే... వాణిజ్యం తప్పదు!

సరిహద్దు వివాదానికి శాశ్వతంగా పరిష్కారం దొరక్కపోయినప్పటికీ భారత్, చైనా మధ్య వాణిజ్య సంబంధాలు మరింత బలోపేతమవుతున్నాయని చెప్పక తప్పదు. ఇరు దేశాల మధ్య పరస్పర వాణిజ్యం పాత రికార్డులను బద్దలు గొట్టి 9 వేలకోట్ల రూపాయలకు చేరుకుంది. సరిహద్దు ఘర్షణల తర్వాత దేశవ్యాప్తంగా ప్రబలిన, 'చైనా ఉత్పత్తులను నిషేధించండి' అనే నినాదాలు ఆశించిన ఫలితాలను సాధించలేదని దీంతో స్పష్టమైంది. ముఖ్యంగా మందుల పరిశ్రమ, ఎలక్ట్రానిక్ గూడ్స్, భారీయంత్రాల వంటి వాటిపై మనం చైనాపై చాలా ఎక్కువగా ఆధారపడుతున్నాం. ఒకవైపు మనం ఇలాంటి ఉత్పత్తుల్లో స్వావలంబన సాధిస్తూనే, చైనాతో వాణిజ్య లోటును తగ్గించుకునే మార్గంలో సంబంధాలు కొనసాగించాలి. దేశాల మధ్య ఘర్షణ తాత్కాలికం, వాణిజ్య తదితర బంధాలు శాశ్వతం అనే సత్యాన్ని రెండు దేశాలూ గ్రహించాలి. సంక్లిష్టమైన సరిహద్దు వివాదాలకు పరి ష్కారం కనుగొనలేకపోతున్నప్పటికీ భారత్, చైనా మధ్య పరస్పర వాణిజ్య సంబంధాలు చెక్కుచెదరకుండా కొనసాగుతుండటం విశేషం. దీనికోసం రెండు దేశాలు అప్రకటిత ఒప్పందం కుదుర్చుకున్నట్లు కనబడుతోంది. తూర్పు లద్దాక్ సమీపంలోని వాస్తవాధీన రేఖ వద్ద ఉద్రిక్తతలకు ముగింపు పలకడానికి రెండు దేశాల మధ్య 13వ కార్ప్స్ కమాండర్స్‌కి చెందిన విభాగం ఇటీవలే చర్చలు జరిపింది. ఈ సమావేశంలో ఏ పురోగతీ సాధ్యం కాకపోయినప్పటికీ భారత ప్రతి నిధి బృందం వివాదాస్పద ప్రాంతంలో పరిష్కారం కాకుండా ఉన్న సమస్యపై నిర్మాణాత్మకమైన సూచనలు చేసింది. ఈ చర్చలు కొనసాగనున్నాయని చెబుతున్నారు. ఇటీవలే, భారత్%--%చైనా మధ్య పరస్పర వాణిజ్యం పాత రికార్డులను బద్దలు గొట్టి 9 వేలకోట్ల రూపాయలకు చేరుకుంది. ఈ ఏడాది తొలి 9 నెలల కాలంలోనే ఇది సాధ్యపడటం మరీ విశేషం. గత సంవత్సరం ఇదే కాలంతో జరిగిన వాణిజ్యంతో పోలిస్తే ఇది 40 శాతం పెరుగుదలను సూచిస్తోంది. అందుచేత, సరి హద్దు వివాదానికి శాశ్వతంగా పరిష్కారం దొరకకపోయినప్పటికీ భారత్, చైనా మధ్య వాణిజ్య సంబంధాలు మరింత బలోపేతమవుతున్నాయని చెప్పక తప్పదు. ఇప్పటికైతే, 'చైనా ఉత్పత్తులను నిషేధించండి' అనే నినాదాలు ఆశించిన ఫలితాలను సాధించలేదని స్పష్టమైంది. లద్దాక్ సరిహద్దు ప్రాంతంలో చైనా ఆక్రమణలు, హింసాత్మక ఘర్షణలు చోటుచేసుకున్న తర్వాత, చైనా సరకులను జాతీయవ్యాప్తంగా బహిష్కరించాలనే డిమాండ్ తారస్థాయికి చేరిన విషయం గుర్తుంచుకోవాలి. మరోవైపున చైనా నుంచి భారీ స్థాయిలో ఎలక్ట్రానిక్ ఉత్పత్తులను, మొబైల్ ఫోన్లను భారత్ దిగుమతి చేసుకుంటోంది. ఇక చైనాపై మన ఫార్మసీ కంపెనీలు చాలా ఎక్కువగా ఆధారపడుతున్నదీ వాస్తవమే. దశాబ్దాలుగా కొనసాగుతూ వచ్చిన ఈ పరాధీనతను నినాదాలు గుప్పించడం ద్వారా కొద్ది నెలల్లోపే ముగించలేం. మనం స్వావలంబన సాధించనిదే, చైనా నుంచి వివిధ ఉత్పత్తుల దిగుమతిని కొనసాగించడం తప్ప మరొక ప్రత్యామ్నాయం భారత్‌కు లేదన్నది గ్రహించాలి. కోవిడ్-19 మహమ్మారి, భారత పార్మాసూటికల్ రంగానికి స్వావలంబన సాధించేవైపుగా గొప్ప అవకాశాన్ని అందించింది. దేశ విదేశాల్లో మందులను అమ్మడం ద్వారా ప్రతి ఏటా వందలాది కోట్ల రూపాయలను భారత ఫార్మా రంగం ఆర్జిస్తున్నప్పటికీ దేశంలో రూపొందిస్తున్న జెనరిక్ మందుల ఉ త్పత్తిలో ఉపయోగిస్తున్న క్రియాశీలక మందుల దినుసు (ఏపీఐ)ల్లో 85 శాతం దాకా చైనా నుంచి దిగుమతి చేసుకున్నవే అనేది వాస్తవం. ఏపీఐ అంటే మందుల తయారీలో ఉపయోగించే ముడి సరకు అన్నమాట. భారత్‌లో ఈ మందుల ముడిసరకుల ఉత్పత్తి చాలా తక్కువే అని చెప్పాలి. తుది ఉత్పత్తిని కూర్చడానికి భారత్‌లోనే తయారు చేసిన మందుల ముడిసరుకుల్లో కూడా కొన్ని చైనానుంచి దిగుమతి చేసుకోవలసి వస్తోందని మర్చిపోవద్దు.అంతకుమించి, దేశంలో క్రియాశీల మందుల దినుసుల తయారీ కోసం కూడా ఎల్లప్పుడూ చైనా వైపే భారత మందుల కంపెనీలు చూస్తున్నాయన్న వాస్తవాన్ని మనం విస్మరించలేం. ఏ మందుల కంపెనీ గుర్తింపు అయినా సరే, ప్రజానీకానికి అవసరమైన ఎన్ని ప్రాణాధార మందులను అది కనుగొంటోంది, విజయవంతంగా ఉత్పత్తి చేస్తోంది అనే అంశంపైనే ఆధారపడి ఉంటుంది. అయితే అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం మందుల తయారీ చేయాలన్న కుతూహలం కానీ, ఆకాంక్షను కానీ మన మందుల కంపెనీలు ఎన్నడూ ప్రదర్శించలేదన్నది ఎంతో చింతించాల్సిన విషయం. ధన సంపాదన, లాభార్జన ఒక్కటే వీటి ప్రాథమిక లక్ష్యమైపోయింది. కొత్త మందులను అభివృద్ధి చేయడంపై మన కంపెనీలకు విశ్వాసం లేదు. ఈ నేపథ్యంలో కోవిడ్-19 వ్యాక్సిన్లను వృద్ధి చేయడం ద్వారా భారతీయ మందుల కంపెనీలు బహుళ ప్రజాదరణ పొందాయి. సీరమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా, భారత్ బయోటెక్, డాక్టర్ రెడ్డీస్ లేబరేటరీస్, జైడుస్ కాడిలా, బయొలాజికల్స్ ఇ, జెనోవా బయో ఫార్మా, పనేసియా బయోటెక్ వంటి కంపెనీలకు జాతి మొత్తం కృతజ్ఞత చూపుతోంది. 1970లలో ఇండియన్ డ్రగ్ అండ్ పార్మాసూటికల్స్ లిమిటెడ్ (ఐడీపీఎల్)ని భారత ప్రభుత్వం నెలకొల్పింది. క్రియాశీలకమైన మందుల ముడిసరకులను తయారు చేయడమే దీని లక్ష్యం. కానీ పాలనారాహిత్యం, అవినీతి కారణంగా ఈ సంస్థ రిషీకేష్, ముజఫర్‌పూర్ వంటి చోట్ల నెలకొల్పిన ఫ్యాక్టరీలన్నీ మూతపడ్డాయి. పైగా, భారత్, చైనాల మధ్య వాణిజ్య కార్యకలాపాలు అసాధారణ స్థాయిలో పెరుగుతూ వస్తున్నాయి. అయితే వీటి నుంచి భారతదేశం పెద్దగా లాభపడుతున్నదేమీ లేదు. చైనా నుంచి మనం కొనుగోలు చేస్తున్న సరకుల కంటే మనం చైనాకు అమ్మగలుగుతున్న సరకుల పరిమాణం చాలా చాలా తక్కువ. ఇదే మనకు నష్టదాయకం. చైనాతో మన వాణిజ్య లోటు కొన్ని సంవత్సరాల క్రితం వరకు 29 బిలియన్ డాలర్ల వరకు ఉండేది. ఈ వాణిజ్యపరమైన లోటును తక్షణం సమతుల్యం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని భారత విదేశాంగ శాఖ కార్యదర్శి హర్‌ష్ వర్ధన్ ష్రింగ్లా పదేపదే చెబుతున్నారు. భారతదేశం తనకు సాధ్యమైన ప్రతిదీ ఎగుమతి చేయడానికి ప్రయత్నించాలి. మన ఎగుమతులను అత్యంత లాభదాయకంగా, గరిష్టంగా ఉత్తమమైన ధరకు అమ్మవలసి ఉంది. అదే సమయంలో అత్యంత చౌకగా లభిస్తాయనుకున్న దేశాల నుంచి మనం సరకులను దిగుమతి చేసుకోవలసి ఉంది. ఒక్క మాటలో చెప్పాలంటే ఎలక్ట్రికల్ అలంకరణ వస్తువుల నుంచి, దుస్తులు, శిల్పాలనుంచి వేటిని కూడా భారత్ దిగుమతి చేసుకోకూడదు. ఎందుకంటే వీటన్నింటినీ మన కుటీర పరిశ్రమలు సులభంగా ఉత్పత్తి చేస్తాయి. ప్రస్తుతం, దీపావళి సంబరాలలో దేశం మునిగితేలుతోంది. కొన్నేళ్ల క్రితం వరకు మన మార్కెట్లు చైనానుంచి దీపావళి కోసం పటాసులను కుప్పతెప్పలుగా దిగుమతి చేసుకునేవని మనం గుర్తుంచాలి. తర్వాత విదేశీ పటాసులను ప్రత్యేకించి చైనా పటాసులను స్థానిక మార్కెట్లలో అమ్మడం చట్టవిరుద్ధమని భారత ప్రభుత్వం ప్రకటించింది. ఇది శివకాశిలోని సాంప్రదాయిక బాణసంచా తయారీ పరిశ్రమకు ప్రాణం పోసిందనే చెప్పాలి. అనేక చైనా తయారీ సరకులను భారత్ దిగుమతి చేసుకుంటోంది. ప్రత్యేకించి యంత్రాలు, టెలికాం పరికరాలు, ఎలక్ట్రికల్ గూడ్స్, బొమ్మలు, ఎలక్ట్రికల్ మెషనరీ, సామగ్రి, మెకానికల్ యంత్రసామగ్రి, ప్రాజెక్టు గూడ్స్, సేంద్రియ ఎరువులు, ఇనుము%--%ఉక్కు వంటి ఎన్నో రంగాలకు చెందిన సరకులు చైనానుంచే వస్తుంటాయి. దీనికి భిన్నంగా చైనాకు భారత ఉత్పత్తులు ప్రధానంగా ఇనుప ఖనిజం, ఇతర ఖనిజాలకు సంబంధించినవే ఎగుమతి అవుతుం టాయి. అంటే మనం స్వావలంబనను సాధించేంతవరకు భారత్, చైనా వాణిజ్యం కొనసాగుతూనే ఉంటుంది. దీంతోపాటు ఇరుదేశాలూ సరిహద్దు వివాదాలను పరిష్కరించుకోవలసి ఉంది. అన్నిటికంటే కాస్త ఉపశమనం కలిగించే విషయం ఏమిటంటే రెండు దేశాలు కనీసం పరస్పరం చర్చించుకుంటున్నాయి. ఒక ముఖ్యమైన అంశాన్ని మనం మనసులో ఉంచుకోవలసి ఉంది. భారత్, చైనా మధ్య సరిహద్దు ఘర్షణల నేపథ్యంలో, భారత్‌లో ఉంటున్న చైనా పౌరుల పట్ల ఎలాంటి దౌర్జన్యాలకు, అన్యాయానికి తావులేకుండా చూడాలి. గత వందేళ్లుగా చైనీయులు భారత్‌లో నివసిస్తున్నారు. దేశంలోని అన్ని నగరాల్లో వేలాదిమంది చైనా పౌరులు నివసిస్తూ ఉన్నారు. వీరిలో దంతవైద్యులు, వ్యాపారులు, వృత్తి నిపుణులు కూడా ఉండవచ్చు. వీరిలో కొందరు బాగా పేరు పొందారు కూడా. కాబట్టి మన రెండు దేశాలు చర్చలు జరుపుతూనే పరస్పర వాణిజ్యాన్ని కొనసాగించాల్సి ఉంది.

## అడవి బిడ్డలకు ఆదినుంచీ వెన్నుపోట్లే



అటవీహక్కుల చట్టం గురించి మరలా చర్చ జరుగుతున్నది. ఆ చట్టం చేసి 15 సంవత్సరాలు అవుతున్నా దాని పరిమితుల్లో కూడా గిరిజనులకు భూమి దక్కకపోవడంతో అది ప్రశ్నార్థకమైంది. చట్టం అమలు పట్ల అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నందున వలస పాలకుల నుంచి దేశీయ పాలకుల వరకు చేసిన అటవీ చట్టాలను సమీక్షించాల్సిన అవసరం ఉంది. బ్రిటిష్ వలస పాలన నుంచి స్వాతంత్ర్యం పొందాక కూడ భారత పాలకులు అన్ని వ్యవస్థలలోనూ వారి విధానాలనే కొనసాగిస్తున్నారు. అటవీ హక్కుల చట్టం సైతం అలాంటిదే. 1855లో భారత గవర్నర్‌గా ఉన్న డల్‌హౌసీ మొదటిసారి గిరిజనులకు వ్యతిరేకంగా అటవీ విధానాన్ని ప్రకటించి, అటవీ సంపదలన్నీ ప్రభుత్వ ఆస్తులని అధికారికంగా ప్రకటించాడు. 1864లో అటవీ ఎన్‌స్పెక్టర్ జనరల్ నియామకంతో తరతరాలుగా అడవిపై ఆదివాసీల హక్కు స్థానంలో బ్రిటిష్ ప్రభుత్వ పెత్తనం ప్రారంభమయింది. 1865లో మొట్టమొదటి అటవీ చట్టం చేయడం ద్వారా అడవులను పూర్తిగా తన అధీనంలోకి తెచ్చుకునేందుకు పూనుకుంది. అధవుల మీద గిరిజన గ్రామాలకు ఉన్న సంప్రదాయ హక్కులపై ఆంక్షలు విధిస్తూ చట్టంలో మార్పులు చేసి అధికారాన్ని మరింత విస్తృతపరచుకుంది. అధికార మార్పిడి అనంతరం దేశీయ పాలకులు వలస పాలకుల అటవీ విధానాన్నే అమలు చేస్తున్నారు. 1952లో ప్రకటించిన అటవీ విధానవే అందుకు నిదర్శనం. ఈ విధానం ద్వారా రిజర్వు, రక్షిత, గ్రామ అడవులుగా అటవీ ప్రాంతాన్ని విభజించారు. దాని ఫలితంగా అడవిపై గిరిజనుల హక్కు చాల పరిమితమైపోయింది. 1980లో కేంద్రప్రభుత్వం మరో గిరిజన వ్యతిరేక చట్టం రూపొందించి అమలు చేసింది. దానిననుసరించి గిరిజనులను అడవి నుంచి కాలీ చేయించే చర్యలు చేపట్టింది. 1973లో టైగర్ ప్రాజెక్ట్ పేరుతో అటవీప్రాంతంలో నివసిస్తున్న గిరిజనులను అక్కడి నుంచి వెళ్లకొట్టేందుకు పూనుకుంది. 1980 నుంచి అటవీ హక్కుల చట్టంలో అనేక మార్పులు చేర్పులు చేసింది. 1996లో సుప్రీంకోర్టు తీర్పుతో యాజమాన్యం, గుర్తింపు, వర్గీకరణతో సంబంధం లేకుండా ప్రభుత్వ రికార్డుల్లో నమోదైన అన్ని ప్రాంతాలకు చట్టాన్ని వర్తింపచేయడం వల్ల గిరిజనుల హక్కులకు తీవ్రమైన అన్యాయం జరిగింది. వలస పాలకులు, దేశీయ పాలకులు రూపొందించిన చట్టాలకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు జరిగాయి. వాటిలో 1830లో బిహార్, బెంగాల్‌లలో తిరుగుబాటు, 1855-56లో సంతాల్ తిరుగుబాటు, 1802-03లో రంప తిరుగుబాటు, 1922-24లో అల్లూరి సీతారామరాజు నాయకత్వంలో జరిగిన మన్యం తిరుగుబాటు, కొమరం భీం నాయకత్వంలో 1940లో గోండుల తిరుగుబాటు, 1967 నక్సల్బరీ గిరిజన రైతాంగ పోరాటం, 1968-70 సంవత్సరాల్లో శ్రీకాకుళ గిరిజన రైతాంగ పోరాటం చెప్పుకోదగినవి. గిరిజన పోరాటాల ఫలితంగా వలస పాలకులు, దేశీయ పాలకులు గిరిజనుల కోసం కొన్ని చట్టాలు చేయక తప్పలేదు. 1917లో భూ బదలాయింపు క్రమబద్ధీకరణ అమలులోకి వచ్చింది. దీని ప్రకారం ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులు మాత్రమే భూములు కలిగి ఉండవచ్చు. ఆ ప్రాంతంలో చాలాకాలంగా నివశించిన వారిని కూడా గిరిజనులుగా గుర్తించడానికి చట్టంలో అవకాశం కల్పించడం ద్వారా గిరిజనేతరుల భూములకు రక్షణ ఏర్పడింది. ఆవిధంగా గిరిజనుల భూములు అన్యాక్రాంతం కావడానికి చట్టం అవకాశం కల్పించింది. హైదరాబాద్ రాష్ట్రంలో ట్రైబల్ ఏరియాస్ రెగ్యులేషన్ 1359 ఫసలీ (కరస్పాండింగ్ టు 1949) అనే చట్టాన్ని అమలులోకి తెచ్చారు. ఆ చట్టం గిరిజనేతర ప్రాంతాల నుంచి వలస వచ్చిన వారికి గిరిజన ప్రాంతాలలో భూములు ఉండడాన్ని నిషేధించింది. శ్రీకాకుళ గిరిజన రైతాంగ పోరాటం ఫలితంగా 1970లో 1/70 చట్టం వచ్చింది. ఆ చట్టం ప్రకారం గిరిజన ప్రాంతాలలో భూములు అమ్మగూడదు, కొనగూడదు. అయితే ఆ చట్టంలో అనేక మార్పులు చేయడం వల్ల గిరిజనులకు తీవ్రమైన అన్యాయం జరిగింది. క్రమక్రమంగా ఈ చట్టాన్ని కూడా పాలకులు నీరుగార్చారు. అటవీ భూములపై గిరిజనుల హక్కుల గురించి కోర్టులు పరస్పర విరుద్ధమైన తీర్పులు ఇచ్చాయి. ఒకే న్యాయమూర్తి గిరిజనులకు అనుకూల, వ్యతిరేక తీర్పులు ఇవ్వడం జరిగింది. చట్టంలోని లొసుగుల వల్ల గిరిజనులకు చెందాల్సిన వేలకొద్దీ ఎకరాల భూములు గిరిజనేతరుల స్వాధీనంలో ఉండిపోయాయి. భద్రాచలం డివిజన్‌లో 29,554.16 హెక్టార్లు, ఖమ్మం జిల్లా ఏజెన్సీలో 4,07,368 ఎకరాలు, పూర్వపు వరంగల్ జిల్లా ములుగు మండలంలో 1200 ఎకరాలను గిరిజనేతరులు కబ్జా చేశారు. అడవి నుంచి వెళ్లగొట్టేందుకు పాలకులు ఎన్ని చట్టాలు చేసినా, తీవ్ర నిర్బంధం ప్రయోగించినా అడవిపైన, భూమిపైన తమ హక్కు కోసం గిరిజనులు పోరాటం కొనసాగుతూ ఉండటంతో, తామే భూములు పంచుతామని యూపీఏ ప్రభుత్వం 2005లో అటవీ హక్కుల బిల్లును రూపొందించింది. 1980కి పూర్వం గిరిజనుల ఆక్రమణలో ఉన్న భూములనే క్రమబద్ధీకరిస్తామని బిల్లులో స్పష్టం చేయడంతో గిరిజనులు బిల్లును తీవ్రంగా వ్యతిరేకించారు. ఫలితంగా 2005కు పూర్వం గిరిజనుల అధీనంలో ఉన్న భూములను క్రమబద్ధీకరిస్తామని చెప్పి 2006 డిసెంబర్‌లో బిల్లును లోక్‌సభ, రాజ్యసభలో ఆమోదించి చట్టంగా ప్రకటించారు. 2008 జనవరి నుంచి దానిని జమ్మూ-కశ్మీర్ మినహా దేశమంతటా అమలు జరుపుతున్నట్లు ప్రకటించారు. ఈ చట్టం ద్వారా పరిమిత అటవీ ప్రాంతానికే గిరిజనులను పరిమితం చేయడం అనేది పాలకుల విధానమయింది. ఈ చట్టాన్ని అనుసరించి గిరిజన కుటుంబానికి 10 ఎకరాల అటవీ భూమిని కేటాయించి పట్టా ఇస్తామని యూపీఏ ప్రభుత్వం ప్రకటించింది. మునుపటి చట్టాల మాదిరిగానే దీన్ని ప్రారంభం నుంచే పాలకులు నీరుగార్చే విధానాలు అనుసరిస్తూ చట్టంలో అనేక లొసుగులకు వీలు కల్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2009 నాటికల్లా గిరిజనులకు భూపట్టాలు ఇస్తామని ఆనాటి ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించాడు. అదే క్రమంలో పంపిణీ భూముల మొత్తాన్ని 25లక్షల ఎకరాల నుంచి 12లక్షల ఎకరాలకు కుదించారు. చాలా రాష్ట్రాల్లో అటవీభూముల గుర్తింపే జరగలేదు. చట్టం ఆచరణ రూపం దాల్చి 14 సంవత్సరాలైనా అటవీభూముల పంపిణీ నత్తనడకన కూడా సాగడం లేదు. పాలకుల తీరుపట్ల గిరిజనుల్లో వ్యతిరేకత వ్యక్తం కావడంతో మోదీ ప్రభుత్వం అటవీ భూములను పంపిణీ చేస్తామని చెబుతూ వారి వ్యతిరేకతను దారి మళ్లించే యత్నం చేస్తోంది. పాలకులు తమకు వ్యతిరేకంగా అనుసరిస్తున్న విధానాలను గమనించి అడవి పైన, అటవీ సంపదల పైన తమదే హక్కని, అటవీ హక్కుల చట్టం ప్రకారం పది ఎకరాల భూములకు వెంటనే పట్టాలు ఇవ్వాలని, తమకు వ్యతిరేకమైన నిరంకుశ చట్టాలను రద్దు చేయాలని గిరిజనులందరూ ఉద్యమించాలి. అప్పుడే వారి ప్రయోజనాలకు కొంతమేరకైనా రక్షణ లభిస్తుంది.

## విశుద్ధ చరితుడు వరహాలు చెట్టి



దాదాపు ఏడు దశాబ్దాలు విశాఖ అభివృద్ధి చరిత్రకు సాక్షీభూతంగా నిలిచిన ఆ నేల పుత్రుడు, తన వాణిజ్య కార్యకలాపాలను ఎంతగా జాగ్రత్తగా, భక్తిగా చూసుకున్నారో అంతే ప్రేమగా విశాఖను ప్రేమించిన వణిక్ ప్రముఖుడు. స్వాతంత్ర సమరయోధులు, నిష్కళంక దేశభక్తులు, శాసనసభ, లోక్‌సభ పూర్వ సభ్యులు తెన్నేటి విశ్వనాధం అంతేవాసి మట్టా వరహాలు చెట్టి. ఆయన శుక్రవారం డెట్రాయిట్‌లో మరణించారు. వరహాలు చెట్టి తండ్రి తొలుత విశాఖలో 'సరస్వతీ ప్రెస్' పేరిట వ్యాపారం ప్రారంభించి, ముద్రణరంగంలో మంచి పేరు తెచ్చుకున్నారు. ఆ తర్వాత పాత విశాఖపట్నం మెయిన్ రోడ్ ఎవిఎన్ కాలేజీ డౌన్ సమీపంలో సోదరుడు నరసింహామూర్తితో కలసి 'బుక్‌సెంటర్' పేరుతో పుస్తకవ్యాపారం ప్రారంభించారు. వరహాలు చెట్టి సాహిత్యాభిమాని. అలాగే సంప్రదాయ రాజకీయవాదులు, పట్టణంలోని ఆనాటి ప్రముఖులందరితోనూ వ్యక్తిగతంగా మంచి సంబంధాలు కొనసాగిస్తుండే?వారు. వామపక్ష భావజాలాన్ని అభిమానిస్తూ దాని స్ఫూర్తి రచనలు చేసే వారిని ప్రత్యేకంగా ప్రేమించి ప్రోత్సహించేవారు. విశాఖపట్టణంలో తొలితరం ప్రసిద్ధుల్కెన సాహితీవేత్తల సభలు, సమావేశాలకు, హవా మహల్, ది హిందూ రీడింగ్ రూం, టౌన్‌హాలు, అకేల్ల హౌస్, గుజ్జనగూళ్ళు (పురాతన జగన్నాథ దేవాలయ ప్రాంగణం) వేదికలు. రెండోతరానికి మాత్రం బుక్‌సెంటర్ మేడ మంచి కేంద్రంగా భాసిల్లేది. అలాగే కొన్ని సమావేశాలకు పూర్ణా ఓపెన్ ఎయిర్ థియేటర్ కూడా మంచి వేదికగా ఉపయోగపడేది. స్వతహాగా సాహితీప్రియుడైన వరహాలు చెట్టి, రెండో తరం రచయితలకు, కవులకు ఎంతో ఆదరంతో ఆతిథ్యమిచ్చేవారు. కమ్యూనిస్టు పార్టీకి చెందిన ప్రముఖ నేతలు, కార్మిక నాయకులు అయిన ఎం.వి. భద్రం, యలమంచిలి విజయకుమార్, ఆకెళ్ళ కృష్ణమూర్తి తదితరుల పరిచయం, సాన్నిహిత్యం వల్ల వరహాల చెట్టి సహకారం కూడా వారికి బాగా లభించేది. 1967లో జరిగిన జమిలి ఎన్నికలలో తెన్నేటి విశ్వనాధం విశాఖ-1 శాసనసభ, విశాఖ లోక్‌సభ స్థానాలకు కూడా ఎన్నికయ్యారు. అయితే లోక్‌సభ సభ్యుడిగా కొనసాగడానికి నిర్ణయించుకుని విశాఖ-1 శాసనసభ స్థానానికి రాజీనామా చేశారు.ఆ స్థానానికి జరిగే ఉ ప ఎన్నికలలో, అభ్యర్థిగా వరహాల చెట్టిని నిలబెట్టాలని తెన్నేటి విశ్వనాధం నిర్ణయించుకున్నారు. కానీ రాజకీయాలు, అధికారం పట్ల అంతగా ఆసక్తి లేని చెట్టి సున్నితంగా నిరాకరించారు. దాంతో కమ్యూనిస్టు నేత యలమంచిలి విజయకుమార్, స్వతంత్ర అభ్యర్థిగా ప్రతిపక్షాల తరపున పోటీ చేసి స్వల్పతేడాతో ఓటమి చెందారు. అదే వరహాలు చెట్టి అయితే తప్పక విజయం సాధించేవారని, కానీ ఆయన 'అధికారం కన్నా అనుబంధాలు మిన్న' అని భావించి శాసనసభలో అడుగు పెట్టే అవకాశం వదులుకున్నారని ఆనాటి పరిణామాలు తెలిసిన సన్నిహితులు చెబుతుంటారు. అయితేనేం, నిరంతరం విశాఖ అభివృద్ధి కోరుతూ, తన సన్నిహితులయిన ప్రజా ప్రతినిధులకు, అధికారులకు తరచూ సూచనలు, సలహాలు ఇస్తుండేవారు. ప్రస్తుతం ఆ నగరంలో నిరంతరం సాహితీ సాంస్కృతిక కార్యక్రమాలతో సందడిగా ఉండే విశాఖ పౌర గ్రంథాలయం నిర్మాణంలో ఆయన కృషి ఎనలేనిది. వరహాలు చెట్టి మృతితో విశాఖ ఒక గొప్ప ప్రేమి కుణ్ణి కొల్పోయింది.. అంతేకాదు... విశాఖ సాంఘిక, భౌగోళిక, రాజకీయ, పారిశ్రామిక అభివృద్ధి చరిత్ర ఆసాంతం తెలిసిన తరం ఒకరిద్దరు మినహా ఇంచుమించు అంతరించినట్లే.మా వంటి విశాఖ చరిత్ర ప్రేమికులను అనాధులను చేసి, అమరుడై పోయిన వరహాలు చెట్టి గారికి మనఃపూర్వక నివాళి.

# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం




అమరావతి, నవంబర్ 10 ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు కె.ఆర్. సూర్యనారాయణ అధ్యక్షతన బుధవారం ఉదయం విజయవాడ కె.ఎల్.రావు ఇంజనీర్స్ భవనం, కోర్టు కాంప్లెక్స్ నందు నిర్వహించడమైనది. సూర్యనారాయణ మాట్లాడుతూ వృద్ధాప్యంలో అనారోగ్య కారణాలతో సతమతమవుతున్న పింఛనుదారులకు సకాలంలో పింఛను చెల్లింపులు మరియు వారి న్యాయపరమైన రాయితీల సాధనకు ఎ.పి.జి.ఇ.ఎ. అనుబంధంగా శ్రీ జె. వెంకటేశ్వరరెడ్డి విశ్రాంత సంయుక్త కార్యదర్శి, ఆర్థికశాఖ మరియు జి.సత్యనారాయణ, విశ్రాంత ఎ.సి.టి.ఓ.,ల సారధ్యంలో 10 మంది సభ్యులతో అసోసియేషన్ ఏర్పాటు చేసినట్లు తెలియచేశారు. ఇప్పటివరకు ప్రభుత్వానికి సుమారు 65 డిమాండ్లను పరిష్కారం కొరకు సమర్పించడమైనదని, అయితే ప్రభుత్వం వాటిని పరిశీలించేందుకు ముందుకు రాకపోవడం దురదృష్టకరమని ఇదే పరిస్థితులు కొనసాగితే, జనవరి 2022లో తమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి నుండి తాలూకా స్థాయి వరకు ఆందోళన కార్యక్రమాలకు ఉద్యోగులను సమాయత్తం చేసే కార్యక్రమానికి శ్రీకారం చుడతామని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంతి ఆస్కారరావు గారు తెలియచేశారు. అనంతరం సమావేశం ఈ క్రింది అంశాలను ఏకగ్రీవంగా తీర్మానించి ఆమోదించడమైనది. 40% ఫిట్మెంట్ తో కూడిన 11వ పి.ఆర్.సి. నందు వేతన స్కేళ్ళను తక్షణం అమలుపరచాలి. పెండింగ్ ఉన్న 5 డి.ఎ.లను తక్షణమే విడుదల చేయాలి. ఉద్యోగుల, పెన్షనర్ల ఆర్థిక ప్రయోజనాలను వారికి రావలసిన ఆర్థికపరమైన లావాదేవీలు తక్షణమే పరిష్కరించాలి. ప్రభుత్వం ఉద్యోగులను ఒక ప్రాధాన్యత వర్గంగా పరిగణించి ఉద్యోగ సంఘాలతో మంత్రివర్గ ఉప సంఘం చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలి. 13 జిల్లాలలో తమ జిల్లా స్థానిక ఉద్యోగుల సమస్యలను పరిగణనలోనికి తీసుకొని వాటి పరిష్కారం దిశలో జిల్లా కలెక్టరులు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశాలు ఏర్పాటుచేయాలి. వైద్య ఆరోగ్యశాఖ ఉనికికే ప్రమాదం వాటిల్లే జి.వో. 64ను ప్రభుత్వం విడుదలచేసిందని అయితే ఇందుకు తమ సంఘ పక్షాన నిరసనలు చేపట్టగా జి.వో.లోని సమూలమైన మార్పులకు గౌరవ ముఖ్యమంత్రి, ప్రభుత్వాధికారులుఅంగీకరించినందున త్వరితగతిన సదరు జి.వో.ను మార్పుచేయాలని సమావేశం తీర్మానించింది. డి.ఎస్.సి. ద్వారా ఎన్నికైన కాంట్రాక్టు / ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేసేందుకు చర్యలు చేపట్టాలని ప్రభుత్వంను డిమాండ్ చేశారు. సి.పి.ఎస్.ను వెంటనే రద్దు చేసి ఓ.పి.ఎస్. విధానాన్ని పునరుద్ధరించాలి. 25-11-1993కు ముందు కంటింజెంట్ ఉద్యోగులుగా నియమితులు అయిన ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి. బయోమెట్రిక్ హాజరు విధానాన్ని అన్ని శాఖల కార్యాలయాలలో పనిచేసే క్షేత్రస్థాయి సిబ్బందికి మినహాయింపునివ్వాలని సమావేశం తీర్మానించింది. ఫిబ్రవరి నెలలో ఉద్యోగుల జి.పి.ఎఫ్. ఖాతాలో జమచేసిన సొమ్మును, ఉద్యోగి / డి.డి.ఓ. అనుమతి లేకుంగాని.ఎఫ్.ఎమ్.ఎస్. అధికారులు ఉద్యోగుల జి.పి.ఎఫ్. ఖాతా నుండి డబ్బులు ప్రభుత్వ ఖాతాను ట్రాన్స్ఫర్ 'రాష్ట్ర కార్యవర్గం తీవ్రంగా పరిగణిస్తూ దీనికి బాధ్యులైన సి.ఎఫ్.ఎమ్.ఎస్. మరియు ఆర్థికశాఖ -చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడమైనది. ఉద్యోగి పదవీ విరమణ అనంతరం వారి ఎ.పి.జి.ఎల్.ఐ. నిల్వలు ఉద్యోగి చెల్లించుటకు జకుంటిసాకులు చెప్పి కాలయాపన చేస్తున్న విధానాలను ఐ.ఆర్.డి.ఎ. వారికి ఫిర్యాదు చేది. తీర్మానించడమైనది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కాజా రాజ్ కుమార్, కోశాధికారి జి. నాగసాయితో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులుమరియు 13 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.



## ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా కేవిఆర్.కళాశాల విద్యార్థులు జాతీయ రహదారిపై ఆందోళన, రాస్తారోకో

### జాతీయ రహదారిపై నిలిచిపోయిన ట్రాఫిక్

నందిగామ నవంబర్ 10 ప్రజా పాలన ప్రతినిధి:పట్ట ణంలోని ని కేవిఆర్.కళాశాల విద్యార్థులు విద్యను ప్రైవేటీకరణకు వ్యతిరేకంగాతమ ధర్నా ను ఆందోళ న ను ఉధృతం చేశారు కళాశాల నుంచి బయలుదేరి ర్యాలీగాగాంధీ సెంటర్ కు తరలివచ్చి జాతీయ రహ దారిపై ఆందోళన చేశారు భారీగా ట్రాఫిక్ కు అంతరా యం కలిగిందిశాసన సభ్యులు డాక్టర్ మొండితోక జ గన్మోహనరావు తమ సమస్య లపై స్పందించాలని డి మాండ్ చేశారు. అక్కడ నుండి డి ఎం హెచ్ 65 ది గ్బంధనం చేశారు భారీగా రాకపోకలకు అం తరాయం కలిగింది.

## ఈఎంఐ ఉంది కదా' ధమాకాతో దీపావళి ప్రచారం ప్రారంభించిన బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్




విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : పండగ సీజన్ సంపూర్ణంగా ఆవరించిన వేళ బజాజ్ ఫిన్సర్వ్ డైరెక్ట్ లిమిటెడ్ సహకారంతో బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, విస్తృతశ్రేణి ఉత్పత్తులు, బ్రాండ్లను బజాజ్ ఫిన్సర్వ్ డైరెక్ట్ లిమిటెడ్కు చెందిన బజాజ్ ఫిన్సర్వ్ ఈఎంఐ స్టోర్ నుంచి ఈఎంఐ ద్వారా కొనుగోలు చేసేందుకు దీపావళి ప్రచారం 'ఈఎంఐ ఉంది కదా' ప్రారంభించింది. అతి తక్కువ డౌన్ పేమెంట్తో ఎలక్ట్రానిక్ ఉత్పత్తులు, హోమ్ అప్లయన్సులు, స్మార్ట్ ఫోన్లు, స్మార్ట్ వాచీలు, ఫర్నీచర్, ఫిట్నెస్ ఈక్విప్మెంట్, హోమ్ డెకార్, యాక్సెసరీలు, కిచెన్ అప్లయన్సులపై కొనుగోలుదార్లు డిస్కౌంట్లు అందుకోవచ్చు. ఈ ప్రచారం నవంబర్న ముగుస్తుంది.

## ఒయాసిస్ ఫెర్టిలిటీ ఐవిఎఫ్ క్లినిక్ ప్రారంభం




గుంటూరు,ప్రజాపాలన ప్రతినిధి : రిప్రొడక్టివ్ మెడిసిన్, అడ్వాన్స్డ్ ఇన్ఫెర్టిలిటీ చికిత్సల రంగంలో అత్యంత విశ్వసనీయ సంస్థ అయిన ఒయాసిస్ ఫెర్టిలిటీ, రాష్ట్రంలో సంస్థ విస్తరణలో భాగంగా అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ఐవీఎఫ్ సెంటర్ను గుంటూరులో ప్రారంభించారు. విజయవాడ, విశాఖపట్నం తర్వాత రాష్ట్రంలో ఒయాసిస్ ఫెర్టిలిటీకి ఇది మూడో క్లినిక్. అన్ని రకాల సమర్ధవంతమైన, ఖచ్చితమైన సంతానోత్పత్తి చికిత్సలను అందించడానికి ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని జీజీహెచ్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎన్ ప్రభావతి, జాయింట్ కలెక్టర్ జి. రాజకుమారి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఒయాసిస్ ఫెర్టిలిటీ సహ వ్యవస్థాపకులు, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ దుర్గా జి రావు, సైంటిఫిక్ హెడ్, క్లినికల్ ఎంబ్రియాలజిస్ట్ డాక్టర్ కృష్ణ చైతన్యలు, విజయవాడ, గుంటూరులో క్లినికల్ హెడ్లు డాక్టర్ సుజాత వెల్లంకి, డాక్టర్ రమ్య విచారపు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు చేపట్టిన... చిర్ల జగ్గిరెడ్డి



కొత్తపేట, నవంబర్ 10, (ప్రజాపాలన ప్రతినిధి) : కొత్తపేట నియోజకవర్గం కొత్తపేట మండలం వాడపాలెం శివారు బండారు పేటలో గల అంగన్వాడీ సెంటర్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి. ఈ సందర్భంగా అంగన్వాడీ సెంటర్లో పిల్లలకు పెడుతున్న ఆహారాన్ని స్వయంగా తిని పరిశీలించడం జరిగింది. అనంతరం విజిటర్స్ రిజిస్టర్ పరిశీలించి పిల్లలకు ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని సౌకర్యాలు సక్రమంగా అందేలా చూడాలని అంగన్వాడీ సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఆయన వెంట కొత్తపేట మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గొల్లపల్లి డేవిడ్, మండల పరిషత్ అధ్యక్షులు మార్గాన గంగాధరరావు, జెడ్ పి టి సి గూడపాటి రమాదేవి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

## ఈనెల 14న చిలకలూరిపేటలో జాతీయ స్థాయి కుంగ్ ఫూ, కరాటే పోటీలు



చిలకలూరిపేట: (ప్రజా పాలన ప్రతినిధి) ఈనెల 14న చిలకలూరిపేటలో న్యూ మాంక్స్ కుంగ్ ఫూ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయస్థాయి కుంగ్ ఫూ, కరాటే ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ ఓపెన్ ఛాంపియన్ షిప్ ను విజయవంతం చేయాలని న్యూ మాంక్స్ కుంగ్ ఫూ ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షులు చెన్నంశెట్టి చక్రపాణి కోరారు. పట్టణంలోని నెహ్రూ నగర్ ముస్లిం కమ్యూనిటీ హాలులో గురువారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో చక్రపాణి మాట్లాడుతూ... టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్, గ్రాండ్ మాస్టర్ ఎస్ ఎం కమాల్ భాష ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోటీలు నిర్వహించడం ఈ ప్రాంతానికి గర్వ కారణం న్నారు. దేశంలోని 18 రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్లోని అన్ని జిల్లాల నుంచే టోర్నమెంట్ కు 600 నుంచి 700 మంది విద్యార్థులు హాజరవుతారన్నారు. పట్టణంలోని ప్రత్తిపాటి గార్డెన్స్ లో ఈ పోటీలు జరుగుతాయన్నారు. సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరిముల్లా, పట్టణ ప్రధాన కార్యదర్శి పఠాన్ సమద్ ఖాన్, నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం, బీసీ సంక్షేమసంఘం నాయకులు నిడమానూరు సాంబశివరావు, జీవీ రాఘవ, వెంకటరత్నంరాజు, ముల్లా కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

## కోడూరు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



కోడూరు:నవంబరు 10– ప్రజాపాలన ప్రతినిధి. కోడూరు లోని శ్రీ దాన శక్తి ఆర్యవైశ్య ప్రార్థనా మందిరం నందు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కోడూరు మండల శాఖ, మచిలీపట్నం రెడ్ క్రాస్ సొసైటీ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా అవనిగడ్డ సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమేశ్వర రవికుమార్ పాల్గొని మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కోడూరు మండల శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమని ఇలా రక్తదాన శిబిరం ద్వారా సేకరించిన రక్తం ప్రాణాపాయ స్థితిలో మరొకరికి ఉపయోగపడుతుందని ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో మరెన్నో జరిపి రెడ్ క్రాస్ కోడూరు మండల శాఖ ముందుకు సాగాలని ఆయన కోరారు. ఈ శిబిరంలో మచిలీపట్నం వైద్యులు డాక్టర్ పట్టాభి వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం 30మంది రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి మద్దాలి ప్రసాద్ వారి ఆర్థిక సౌజన్యంతో ఫ్రూట్స్ అందించగా మచిలీపట్నం రెడ్ క్రాస్ వారు ఎనర్జీ డ్రింక్, సర్టిఫికెట్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం రెడ్ క్రాస్ సిబ్బంది, కోడూరు మండలం జడ్పిటిసి యాదవ రెడ్డి వెంకట సత్యనారాయణ, మందపాకల పి. హెచ్.సి వైద్యాధికారి నవషీన్, కోడూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి యాలవర్తి సుబ్రమణ్యం, కోడూరు మండల శాఖ చైర్మన్ వేజెండ్ల శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ తోట శ్రీనివాసరావు, కోశాధికారి తోట గోపి, సభ్యులు కొండవీటి సురేష్, మద్దాలి ప్రసాద్, జొన్నా రవిశంకర్, క్రేపల్లే యోగ ప్రకాష్, చిట్టి ప్రోలు రామకృష్ణ ,జి వేణు, గురు బిల్లి కృపావరం, అన్నం వెంకటేశ్వరరావు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కూర్మాల మృతి మార్కెట్ వ్యాపారస్తులకు తీరని లోటు: ఎమ్మెల్యే కరణం బలరామ్



చీరాల(ఒంగోలు) నవంబర్ 10 ప్రజాపాలన ప్రతినిధి: : చీరాల ఎంజీసీ మార్కెట్ మాజీ అధ్యక్షులు కూర్మాల హనుమంతరావు మృతి, మార్కెట్ వ్యాపారస్తులకు తీరని లోటని,ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, ఆయన కుమారుడు వైసిపి యువనేత కరణం వెంకటేష్బాబు లు అన్నారు. చీరాల ఎంజీసీ మార్కెట్ మాజీ అధ్యక్షులు కూర్మాల హనుమంతరావు మరణవార్త తెలిసి, వారింటికి వెళ్లారు. ఆయన పార్థివదేహాన్ని సందర్శించి, పూలమాల వేసి వైసిపీ యువనేత కరణం వెంకటేష్బాబు ఘనంగా నివాళులర్పించారు. హనుమంతరావు





కుటుంబసభ్యులకు తీవ్ర గాఢ సానుభూతి తెలిపారు. అండగా ఉంటాం అధైర్యపడవద్దని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే కరణం బలరామ్, ఆయన తనయుడు,ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ సీపీ యువనేత కరణం వెంకటేష్ బాబు వెంట మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ లు జైసన్ బాబు, రామసుబ్బులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కో – ఆప్షన్ సభ్యులు, నియోజకవర్గ వైఎస్సార్సీపీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## పర్చూరు నియోజకవర్గంలో ప్రభంజనంలా సాగిన పాదయాత్ర



చీరాల(ఒంగోలు) నవంబర్ 10 ప్రజాపాలన ప్రతినిధి: : అమరావతి రైతుల మహా పాదయాత్ర పర్చూరు నియోజకవర్గంలో ప్రభంజనంలా సాగింది. పోలీసు నోటీసులను. ఇతర ఆంక్షలను ఏమాత్రం పట్టించుకోకుండా, పాదయాత్రికులు ముందుకు సాగారు. పర్చూరు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఈ పాదయాత్రను సక్సెస్ చేయడంలో కీలకపాత్ర పోషించారు. అమరావతినే రాజధానిగా కొనసాగించాలంటూ, అక్కడి రైతులు న్యాయస్థానం నుండి దేవస్థానం వరకు, అన్న పాదయాత్రను మొదలుపెట్టిన విషయం తెలిసిందే. అమరావతి గుంటూరుజిల్లాలో ఉండగా అక్కడి నుండే, మొదలైన ఈ పాదయాత్ర, పర్చూరు నియోజక వర్గం చేరేవరకు రొటీన్గా జరిగింది. ఈ నెల ఆరోతేదీన ఈ మహాపాదయాత్ర, పర్చూరు నియోజకవర్గం చేరుకోగానే దానికి ఊపు వచ్చింది. ఈ పాదయాత్రను విజయవంతం చేయడానికి, ఏలూరి సాంబశివరావు ముందుగానే ప్రణాళికలు రచించారు. వాటిని చక్కగా అమలు చేశారు. దానికి తోడు ప్రజలు కూడా పాదయాత్రకు మద్దతు తెలిపారు. అన్ని వర్గాల నుండి వారికి ఆదరణ లభించింది. అమరావతి పాదయాత్ర సాగిస్తున్న రైతులకు, ఈ నియోజకవర్గంలో దాదాపు పదిలక్షల రూపాయల ఆర్థికసహాయం కూడా లభించింది. అలాగే టీడీపీయే కాకుండా కాంగ్రెస్, జనసేన, సీపీఎం పార్టీలు కూడా సంఘీభావం తెలిపాయి. దీంతో అమరావతి పాదయాత్ర ఓ ప్రభంజనం మాదిరి సాగింది. కాగా పాదయాత్ర పర్చూరు




చేరుకోగానే, పోలీసులు, అమరావతి పరిరక్షణ సమితి నిర్వాహకులకు నోటీసులు ఇచ్చారు. పాదయాత్ర సమయంలో హైకోర్టు విధించిన షరతులను వారు ఉల్లంఘిస్తున్నారని, పోలీసులు ఆ నోటీసులో పేర్కొన్నారు. పక్కరోజు నుండి వారిపై డేగ కన్ను వేశారు. అయినా అమరావతి రైతులు దేన్నీ లెక్క చేయకుండా గమ్యం వైపు సాగిపోయారు. అయితే ఈ ఘనతఅంతా, ఎమ్మెల్యే ఏలూరిసాంబశివరావుకు దక్కుతుంది అనడంలో ఏమాత్రం సందేహం లేదు. స్వతహాగా రైతుబిడ్డ అయిన ఏలూరి సంపూర్ణసహకారం అందించి, పాదయాత్రను సక్సెస్ చేయడంలో కీలకపాత్ర పోషించి, వారు విజయగర్వంతో తలెత్తుకు తిరిగేలా చేసి, బుధవారం నియోజకవర్గ సరిహద్దులు దాటించారు. పర్చూరుకు చేరనున్న రాజధాని రైతులు తలపెట్టిన "న్యాయస్థానం నుండి దేవస్థానం., పాదయాత్రకు సంఘీభావంగా, చీరాల నుండి బైక్ ర్యాలీగా, తెలుగుదేశంపార్టీ నాయకులు, పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి చింతా రామకృష్ణారావు(రాము),నియోజకవర్గ బిసిసెల్ అధ్యక్షులు గుత్తి వీరప్రసాద్, గుద్దంటి చంద్రమౌళి,ఈడిగ మోహన్గౌడ్,కౌతరపు జనార్దన్, సలగల బాజిబాబు,టీడీపీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి సమిష్టి పోరు..

## ఏఐవైఎఫ్ రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిల పక్ష రాజకీయపార్టీలు, ప్రజా సంఘాల నాయకులు





చిలకలూరిపేట,నవంబర్ 10 ప్రజాపాలన ప్రతినిధి: ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులకు, ప్రజాప్రతినిధులకు చిత్తశుద్ధి లోపించిందని అఖిలపక్ష రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు తెలిపారు. ఏ ఐ వై ఎఫ్ ఆధ్వర్యంలో పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో బుధవారం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి పై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ సుభాని అధ్యక్షత వహించి మాట్లాడుతూ చిలకలూరిపేట నియోజకవర్గం లోని వివిధ సమస్యల పరిష్కారానికి సమిష్టిగా పోరాదామని కోరారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎం. రాధాకృష్ణ మాట్లాడుతూ చిలకలూరిపేట పట్టణం లో మురుగునీటి వ్యవస్థ పై సరైన ప్రణాళిక లేకపోవడం వల్ల భవిష్యత్తులో మరో చెన్నై గా మారవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాన కాలువలు శిథిలమయ్యాని, పట్టణంలోని మురుగునీరు బయటకు వెళ్లే సరైన మార్గం లేదని ఆరోపించారు. సిపిఐ ఏరియా ఇన్చార్జి కార్యదర్శి నాగభైరు రామసుబ్బమ్మ మాట్లాడుతూ అనేక సమస్యలు ప్రజలను వెంటాడుతున్నాయని, సమగ్ర అధ్యయనం చేసి ఆయా సమస్యలపై దశల వారి పోరాటం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు . ఏ సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదని కనీస మౌలిక సదుపాయాలు కూడా పరిష్కారానికి నోచుకోవడం లేదని విమర్శించారు. లోక్ సత్తా పార్టీ నాయకులు మురికిపూడి ప్రసాద్ మాట్లాడుతూ పట్టణంలో ట్రాఫిక్ సమస్య నానాటికి తీవ్రం అవుతోందని రోడ్డు ప్రమాదాలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో పలుమార్లు రోడ్డు ప్రమాదాల విషయంలో ఉన్నతాధికారులను కలిసి చర్యలు తీసుకోవాలని అర్జీలు అందించిన ఇంతవరకు పరిష్కారానికి నోచుకోలేదన్నారు. నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నియోజకవర్గంలో పరిపాలన అస్తవ్యస్తంగా తయారైంది అధికారుల్లో జవాబుదారితనం కొరవడిందని ఆరోపించారు. అవినీతి పెరిగిపోయిందని లంచం లేనిదే ఏ పని కావడం లేదని విమర్శించారు. వినియోగదారుల సంఘం నాయకులు జబ్బార్ మాట్లాడుతూ ఎయిడెడ్ పాఠశాల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో పేద మధ్య తరగతి విద్యార్థులు ఫీజులు చెల్లించలేక విద్యార్థులు అవస్థలు పడే అవకాశం ఉందని తెలిపారు నియోజకవర్గంలో ఉన్న ఎయిడెడ్ పాఠశాలలు, కళాశాలల ను తొలగించటం వల్ల విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు జన క్రాంతి పార్టీ అధ్యక్షుడు గౌస్ మాట్లాడుతూ నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉందని ఈ సమస్యను ఎదుర్కోవడానికి సమగ్రమైన ప్రణాళిక అవసరం ఉందని తెలిపారు. ఎమ్మార్పీఎస్ జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు అడపా మోహన్ మాదిగ మాట్లాడుతూ నియోజకవర్గంలో లో దళితులు, మైనార్టీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని పలు సంక్షేమ పథకాలు వారికి అందకుండా పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మానవ హక్కుల సంఘం నాయకుడు మునాఫ్ మాట్లాడుతూ హక్కుల పరిరక్షణకు కు ప్రజాస్వామిక వాదులు ప్రజా సంఘాలు కలిసికట్టుగా పోరాటం చేయాలని కోరారు సమావేశంలో ఏపీ మహిళా సంఘం ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, లలిత కుమారి, ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి దాసరి వరహాలు, రైతు సంఘం నాయకుడు తాలూరు బాబురావు చౌటుపల్లి నాగేశ్వర రావు, దళిత చైతన్య స్రవంతి అధ్యక్షులు నల్ల కోటేశ్వరరావు , ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బి.శీను నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లపోగు రాజు, బాష, వంశీ తదితరులు పాల్గొన్నారు.




## అధికారులు ప్రజా పతినిధులు ప్రజా సమస్యల పట్ల శ్రద్ధ చూపాలి: మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే జోగి రమేష్

బంటుమిల్లి, నవంబర్ 10 ప్రజాపాలన ప్రతినిధి: కృత్తివెన్ను మండలాల్లో మండల ప్రజా పరిషత్ మొదటి సర్వసభ్య సమావేశం ఎంపీపీ లు చిన్న బాబు గరుడ ప్రసాద్ అధ్యక్షతన జరిగింది ముందుగా నూతనంగా ఎన్నికైన ఎంపిటిసిలు సర్పంచ్లు నో ఎమ్మెల్యే జోగి రమేష్ సభకు పరిచయం చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జోగి రమేష్ మాట్లాడుతూ కృత్తివెన్ను మండలం లో మంచినీటి ఎద్దడి తో పాటు విద్యుత్ సమస్య తీవ్రంగా ఉందని ఆయన అన్నారు కోటి 80 లక్షల వ్యయంతో మచిలీపట్నం నుండి విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తున్నట్లు 90 శాతం పనులు జరిగాయని మిగతా 10 శాతం పనులు పూర్తి కాగానే ఒక నెల రోజుల్లో పూర్తి స్థాయిలో విద్యుత్ సమస్య తీరుతుందని ఆయన అన్నారు ప్రతి పంచాయతీలో కూడా ఫిల్టర్ బెడ్ లను మరమ్మతులు చేయించి మంచినీటిని అందిస్తామన్నారు మల్లేశ్వరం ఫిల్టర్ బెడ్ మరమ్మతులకు 86 లక్షల నిధులు సమకూర్చా మా నే మరమ్మతులు నిర్వహించే ప్రజలకు సురక్షితమైన నీరు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు నియోజకవర్గంలో బీటీ రోడ్ కు 10 కోట్లు వెచ్చించి మని ఆయన అన్నారు మరో మూడు కోట్లు అవసరమైన గ్రామాల్లో రోడ్లు మరమ్మతులకు అవకాశం కల్పించామన్నారు ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రజా సమస్యలను అధికారులను ప్రజాప్రతినిధులను అడిగి తెలుసుకొని సభను ముగించారు పలువురు ఎంపిటిసిలు సర్పంచ్లు లు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు వెంటనే పరిష్కరించేందుకు ఆయా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు బంటుమిల్లి మండలంలోని 16 సచివాలయాల్లో 130 మంది ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారని వారంతా గ్రామాల్లో ప్రజలతో మమేకమై ప్రజా సమస్యల పట్ల దృష్టి పెట్టాలని ఆయన అన్నారు ఎంపీపీ వైస్ ఎంపీపీ జడ్పిటిసి ఎంపీడీవో సచివాలయ లు తనిఖీలు నిర్వహించి లన్నారు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి గడపగడపకు తీసుకు వెళ్లాలని ఆయన అన్నారు కరోనా సమయంలో ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్న జగన్మోహన్రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలియజేశారు మరలా వచ్చే నెలలో జరిగే సర్వసభ్య సమావేశంలో కొన్ని సమస్యలను పరిష్కరించే విధంగా అధికారులు ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు ముళ్ళ పర్రు వైస్ ఎంపీపీ చిన్నారి బాబు ముళ్ళ పర్రు రక్షిత మంచినీటి చెరువును తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే దృష్టి కి తీసుకు వచ్చారు స్పందించి అధికారులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటలక్ష్మి ఎంఆర్ఓ గోపాలకృష్ణ ఎంపీపీ వెలివెల చిన్నబాబు వైస్ ఎంపీపీ ఓ డి మే చిన్నారి బాబు జడ్పీటీసీ వెంకటరమణ వైసీపీ మండల పార్టీ కన్వీనర్ రాజబాబు హౌసింగ్ డీఈ శ్రీనివాసరావు వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏఎంసి వైస్ చైర్మన్ తుళ్ళూరు శ్రీనివాసులు జన్మదిన వేడుకలు



కావలి,నవంబర్ 10, ప్రజాపాలన ప్రతినిధి : కావలి ఏఎంసి వైస్ చైర్మన్ తుళ్ళూరు శ్రీనివాసులు జన్మదినం పురస్కరించుకొని బుధవారం నియోజకవర్గంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన అభిమానులు శాలువాలు కప్పి పూలమాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులు పేదలకు భోజనం ప్యాకెట్లు, బిస్కెట్లు పంపిణీ చేసారు. పేదవారికి భోజనం ప్యాకెట్లు అందజేయడం సంతోషంగా ఉందని తెలిపారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వారి జీవితం సుఖ సంతోషాలతో విరాజిల్లాలని మనస్ఫూర్తిగా నాయకులు, కార్యకర్తలు దీవించారు.

## కార్తీక పౌర్ణమికు వివిధ శాఖల సమన్వయంతో పటిష్టమైన ఏర్పాట్లు: మంత్రి పేర్ని నాని



మచిలీపట్నం,ప్రజాపాలన ప్రతినిధి,నవంబర్ 10 : ఈ నెల 19 వ తేదీన కార్తీక పౌర్ణమి సముద్ర స్నానాలకు 2 లక్షల మందికి పైగా భక్తులు మంగినపూడి బీచ్ కు వస్తారని ఒక అంచనా ఉందని , పక్కా ప్రణాళికతో జిల్లా రెవెన్యూ, పోలీసు, మత్స్య, వైద్య, అగ్ని మాపక ఆర్టీసీ, మున్సిపల్ తదితరశాఖల అధికారులు చక్కని సమన్వయంతో వ్యవహరించి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని రాష్ట్ర రవాణా, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పేర్ని వెంకట్రామయ్య ( నాని ) ఆదేశించారు. సోమవారం ఉదయం తన కార్యాలయం వద్దకు వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలను ఆయన నేరుగా కలుసుకున్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను గూర్చి అడిగి తెలుసుకొని ఎన్నో సమస్యలకు మంత్రి పేర్ని నాని అక్కడికక్కడే తక్షణ పరిష్కారం చూపించారు. తొలుత చిలకలపూడి పాండురంగస్వామి ఆలయ కమిటీ పెద్దలు మంత్రిని కలిసి కార్తీక పౌర్ణమి 19 వ తేదీన చిలకలపూడి పాండురంగస్వామి రథోత్సవం భక్తులకు అవసరమైన ఏర్పాట్ల విషయమై ప్రస్తావించారు. స్పందించిన మంత్రి పేర్ని నాని మాట్లాడుతూ, ప్రభుత్వం నుంచి తప్పక సహకారం సమన్వయం ఆలయ కమిటీకి ఉంటుందని అన్నారు. గురువారం ఉదయం 11 గంటలకు స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో జరగబోయే ప్రత్యేక సమావేశంకు మీరందరూ హాజరై సలహాలు సూచనలు ఇవ్వవలసిందిగా కోరారు. స్థానిక గొల్లపాలెం గ్రామానికి చెందిన కొందరు మహిళలు మంత్రిని కలిశారు. తమ పత్రాలు అన్ని సక్రమంగా ఉన్నా తమ గ్రూప్ సభ్యులకు డబ్బులు పడలేదని, తమ గ్రామంలో ఆరు డ్వాక్రా గ్రూపులు ఉండగా 5 గ్రూపులకు డబ్బులు జమ కాబడ్డాయని కేవలం ఈ గ్రూపునాకు మాత్రమే డబ్బులు పడలేదని, మొదటి విడత పడలేదని, రెండవ విడత డబ్బులు పడలేదని బ్యాంకు నుంచి రిమార్కులు సైతం చూపలేదని ఆ మహిళలు మంత్రికి వారు తెలిపారు. అందుకు సంబంధించిన జెరాక్స్ కాగితాలు తనకు అందచేయవల్సిందిగా ఆయన సూచించారు. మచిలీపట్నం ఫైర్ స్టేషన్ పక్కన ఉన్న బడ్డీ కొట్టుకు ఈ ఏడాది మార్చిలో 13 వేల రూపాయల విద్యుత్ బిల్లు వచ్చిందని పోతేపల్లి గ్రామానికి చెందిన మస్తాన్ అనే వ్యక్తి మంత్రి వద్ద వాపోయారు. మచిలీపట్నం మండలం పల్లె తుమ్మలపాలెం గ్రామానికి చెందిన ఒడుగు సోమయ్య అనే ఆక్వా రైతు మంత్రిని కలిసి తనకు 24 కిలోవాట్ల ట్రాన్సఫారమ్ ఉందని, ఆ సామర్థ్యం రొయ్యల చెరువులకు సరిపోవడం లేదని తనకు 50 లేదా 60 కిలోవాట్ల సామర్థ్యం కల ట్రాన్సఫార్మ్ మంజూరు చేయించాలని అభ్యర్థించారు. స్థానిక నవీన్ మిట్టల్ కాలనీకి చెందిన మద్దెల పాండురంగారావు మంత్రిని కలిసి తమ ప్రాంతంలో గతంలో సంఘమిత్ర , క్రాంతి సంస్థలు నిర్మించిన గిరిజన కుటుంబాలకు చెందిన 157 గృహాలు పాడైయ్యాయని స్లాబు పెచ్చులు ఊడి పోతున్నాయని , గోడలు బీటలు ఏర్పడి ప్రమాదకరంగా మారేయని తెలిపారు.

## ప్రజలందరికీ జాతీయ విద్యా దినోత్సవ శుభాకాంక్షలు

విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : జాతీయ విద్యా దినోత్సవాన్ని



పురస్కరించుకుని ప్రజలందరికీ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు మల్లాది విష్ణు గారు శుభాకాంక్షలు తెలియజేశారు. దేశంలో విద్యాభివృద్ధికి బాటలు వేసిన స్వాతంత్ర్య భారతదేశ మొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినాన్ని జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహించుకోవడం సంతోషదాయకమన్నారు. విద్యాశాఖామంత్రిగా 11 సంవత్సరాలపాటు పనిచేసి దేశంలో సమగ్ర విద్యా విధాన రూపకల్పనకు అబుల్ కలాం పునాదులు వేశారన్నారు. అంతేకాకుండా బ్రిటిష్ పాలనలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, కళలు, సంగీతం, సాహిత్యాల వికాసానికి చేయూతనిచ్చారన్నారు. 1948లో ప్రాథమిక, ఉన్నత విద్యకు, 1952లో సెకండరీ విద్యకు ప్రత్యేక కమిషన్‌లు ఏర్పాటు చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన తొలి ఐదేళ్ల కాలంలోనే యు జి సి, ఐ సిసిఆర్, ఎఐసిటియు, సి ఐ ఎన్ ఆర్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలతోపాటు ఖరగ్‌పూర్‌లో సాంకేతిక విద్యాసంస్థను కూడా ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. విద్యారంగానికి మౌలానా చేసిన సేవలకు గుర్తుగా 1992లో భారత ప్రభుత్వం ఆయనకు అత్యున్నత పౌర పురస్కారమైన 'భారతరత్న' ఇచ్చి గౌరవించిందని గుర్తుచేశారు. ఆ మహనీయుని స్ఫూర్తితోనే నేడు రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో అనేక సంస్కరణలు చేపడుతూ.. దేశానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు. అమ్మఒడి, విద్యాదీవెన, నాడు-నేడు, ఇంగ్లిష్ మీడియం విద్య తదితర పథకాలతో పేదలకు మెరుగైన విద్య అందించగలుగుతోందన్నారు. ఈ సందర్భంగా ఆ మహనీయునికి మరోసారి ఘనమైన నివాళులు అర్పిస్తున్నట్లు తెలియజేశారు.

## 29, 31, 35, 36, 38 వార్డుల నాయకులతో ఎమ్మెల్యే సమావేశం



కావలి,నవంబర్ 10, ప్రజాపాలన ప్రతినిధి : మున్సిపాల్టీలోని 29, 31, 35, 36, 38 వార్డులకు సంబంధించిన వాలంటీర్లను, వార్డు వైసిపి ఇన్‌చార్జ్‌లతో కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి బుధవారం ఆర్ఎస్ఆర్ కళ్యాణ మండపంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి చేరవేయడంలో తమ వంతు కృషిచేయాలని తెలిపారు. సామాజిక బాధ్యతతో పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను ప్రజలకు అందించాలని కోరారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా ఆవార్డు వైసిపి ఇన్‌చార్జ్‌లు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది సమన్వయంతో పనిచేసి మంచి పేరు తీసుకొని రావాలని కోరారు. ఇటీవల జరిగిన బద్వేలు ఎలక్షన్‌లో జగనన్న మీద ఎంత అభిమానం ఉందో అక్కడి ప్రజలను చూస్తే అర్థమైందని తెలిపారు. జగనన్న మనకు కల్పించిన ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వికలాంగులకు ఉచితంగా కృత్రిమ అవయవాలు పంపిణీ చేయడం అభినందనీయం: ఎమ్మెల్యే



కావలి,నవంబర్ 10, ప్రజాపాలన ప్రతినిధి :డాక్టర్ బెజవాడ రవికుమార్ తన అత్త బొలిమేరు వెంకట సుబ్బమ్మ ట్రస్టు ద్వారా ఉచిత అవయవాల పంపిణీ వికలాంగుల కోసం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం గొట్టిపాటి కొండప నాయుడు కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన క్యాంపు కార్యాలయంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగులకు ఉచితంగా కృత్రిమ అవయవాలు ఏర్పాటు చేసిన డాక్టర్ బెజవాడ రవికుమార్ దంపతులను అందరూ అభినందించాలని తెలిపారు. దివ్యాంగులకు ఇకపై తమ వంతుగా కూడా సహాయసహకారాలు అందిస్తామని తెలిపారు. కృత్రిమ అవయవాలు అవసరమైన వారు తమ కార్యాలయంలో కాని బెజవాడ రవికుమార్‌కు గాని తెలిపినచో వారికి తమవంతుగా సహకారం అందించి వారికి అవసరమైన అవయవాలను సమకూరుస్తామని అన్నారు. అనంతరం బొలిమేరు కుటుంబ సభ్యులను ఆయన సత్కరించారు. కృత్రిమ అవయవాల తో వికలాంగులకు మేలు జరుగుతుందని తెలియజేశారు. ఇటువంటి కార్యక్రమాలు వికలాంగుల జీవితాల్లో వెలుగులు నింపుతాయి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిపి ఎస్ ప్రకాష్ రావు, మాజీ ఫ్లోర్ లీడర్ వైకాపా నాయకులు కనమర్లపూడి నారాయణ, సుధాకర్ రెడ్డి, డాక్టర్ నలిని పద్మ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో పోలీసు రాజ్యం: వర్ల రామయ్య



విజయవాడ: రాష్ట్రంలో పోలీసు రాజ్యం నడుస్తోందని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య విమర్శించారు. ఎన్నికల సమయంలో అన్ని ప్రభుత్వ శాఖలు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పనిచేయాల్సి ఉండగా.. డీజీపీ గౌతం సవాంగ్ నేతృత్వంలో పోలీసు వ్యవస్థ మాత్రమే రాజ్యమేలుతోందని ఆరోపించారు. కుప్పంలో పోలీసుల తీరుపై ఆయన బుధవారం రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాటాడుతూ మంగళవారం రాత్రి 10.45 గంటలకు కుప్పంలో టీడీపీ నేతలను పోలీసులు అరెస్టు చేశారని, 41 నోటీసు ఇవ్వకుండా ఎలా అరెస్టు చేస్తారని ఆయన నిలదీశారు. డీజీపీ నేతృత్వంలో అధికార పార్టీ స్థానికంగా ఏది చెబితే అదే చేస్తున్నారని, ఆ పద్ధతి మంచిది కాదని హితవు పలికారు. అధికార పార్టీ చెప్పిందల్లా చేస్తే భవిష్యత్‌లో పోలీసులు ఇబ్బంది పడతారని వర్ల రామయ్య హెచ్చరించారు.

# కర్ణాటక కాంగ్రెస్ కు కలిసొస్తున్న కాలం



బెంగళూర్, నవంబర్ 10 ప్రజాపాలన ప్రతినిధి: కర్ణాటకలో కాంగ్రెస్ పుంజుకుంటోంది. బీజేపీ లో నెలకొన్న విభేదాలను, ముఖ్యమంత్రి మార్పిడి వంటి అంశాలు కాంగ్రెస్ కు అనుకూలంగా మారాయి. ఇటీవల జరిగిన రెండు ఉప ఎన్నికలలో ఒక దానిలో కాంగ్రెస్ విజయం సాధించింది. ఇది బీజేపీ పాలన పై అసంతృప్తికి అద్దం పడుతుందని కాంగ్రెస్ భావిస్తుంది. 2023లో కర్ణాటక రాష్ట్రానికి శాసనసభ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికలలో విజయం సాధించేందుకు కాంగ్రెస్ పార్టీ ఇప్పటి నుంచే ప్రయత్నిస్తుందికర్ణాటకలో బీజేపీ తన చేటును తానే కొని తెచ్చుకున్నట్లయింది. ముఖ్యమంత్రి పదవి నుంచి యడ్యూరప్ప ను తప్పించిన తర్వాత బలమైన లింగాయత్ సామాజికవర్గం బీజేపీపై ఆగ్రహంగా ఉందంటున్నారు. బసవరాజు బొమ్మై అదే సామాజికవర్గం నేత అయినా దానిని పరిగణనలోకి తీసుకోవడం లేదు. యడ్యూరప్పను తప్పించి తమ సామాజికవర్గానికి అన్యాయం చేసిందన్న అభిప్రాయం లింగాయత్ లలో వ్యక్తమవుతోంది. ఇది కాంగ్రెస్ కు అనుకూలంగా మారనుంది.ఇటీవల హంగల్, సిండగి నియోజకవర్గాలకు ఉప ఎన్నికలు జరిగితే హంగల్ లో కాంగ్రెస్ విజయం సాధించింది. ఇది ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై సొంత జిల్లాలో ఉండటంతో బీజేపీ జీర్ణించుకోలేకపోతుంది. కాంగ్రెస్ ఒక నియోజకవర్గంలో ఓటమి పాలయినా రెండు నియోజకవర్గాల్లో సత్తా చాటగలిగింది. కాంగ్రెస్ అధ్యక్షుడిగా డీకే శివకుమార్ నియామకం తర్వాత రాష్ట్రంలో మరింత పుంజుకుందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. దేశ వ్యాప్తంగా బీజేపీ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత తమకు అనుకూలంగా మారుతుందని భావిస్తున్నారు.బీజేపీ లో నెలకొన్న విభేదాలను ఎక్కడికక్కడ తమకు అనుకూలంగా మలచుకుంటూ డీకే శివకుమార్ వెళుతున్నారు. వచ్చే ఎన్నికలకు పార్టీ శ్రేణులను ఇప్పటి నుంచే సిద్ధం చేస్తున్నారు. బీజేపీ పరిస్థితి రాను రాను దయనీయంగా తయారయిందని అంటున్నారు. కరోనా సమయంలో ప్రభుత్వ వైఫల్యం కూడా ఈ అసంతృప్తికి కారణంగా చెబుతున్నారు. మొత్తం మీద కర్ణాటకలో కాంగ్రెస్ కు మంచి రోజులు వచ్చినట్లే కన్పిస్తున్నాయి.

# చిరుత సంచారం

వికారాబాద్, నవంబర్ 10 ప్రజాపాలన ప్రతినిధి: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం చెరువు ముందలి తాండా శివారులో శంకర్ పొలం దగ్గర కట్టేసిన ఆవును నిన్న అర్ధరాత్రి చిరుత చంపుక తిన్నది. ఉదయం లేచి పొలంకు వెళ్లి చూస్తే అన ఆవు కనపించకపోవడంతో వెతకగా చెట్ల పొదల్లో ఆవు మృతదేహం కనిపించడంతో అక్కడికి వెళ్లి చూడగా ఆవును పూర్తిగా చిరుత పీక్కొని తిన్నట్లు చెప్పాడు. గతంలో తమా తాండ శివారు అడవుల్లో చిరుత సంచరించేదని పశువులపై దాడి చేసి చంపేదని పలుమార్లు అటవీశాఖ అధికారులు సమాచారం ఇచ్చామని ఇప్పటివరకు చిరుతను పట్టుకో డంలో విఫలం అయినట్లూ అక్కడి రైతులు చెబుతున్నారు. ఇప్పటికైనా అటవీశాఖ అధికారులు స్పందించి చిరుతను పట్టుకోకుంటే తమపై కూడా చిరుత దాడి చేసే అవకాశం ఉందని అంటున్నారు. ఇప్పటికీ పోలాలకు పనులు చేసే రైతులు భయాందోళనకు గురవుతున్నారు.

# టీడీపీ వాళ్లకు కష్టమేనా..?



హైదరాబాద్, నవంబర్ 10, :తెలంగాణలో మంత్రి వర్గాన్ని ప్రక్షాళన చేయడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ సిద్ధమవుతున్నారు. ఈసారి ఎన్నికల్లో గెలిచేందుకు సిద్ధమవుతున్న కేసీఆర్ తెలుగుదేశం పార్టీ నుంచి వచ్చిన నేతలకు షాకివ్వనున్నారని తెలిసింది. ఈసారి ఎన్నికలకు సెంటిమెంట్ తోనే వెళ్లాలని కేసీఆర్ డిసైడ్ అయ్యారు. అయితే విపక్షాల నుంచి విమర్శలకు దూరమయ్యేందుకు టీడీపీ నుంచి వచ్చిన వారిని వీలయినంత మందిని తగ్గించాలన్న యోచనలో ఉన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత టీఆర్ఎస్ రెండు సార్లు గెలిచింది. అయితే రెండుసార్లు కేసీఆర్ తన మంత్రివర్గంలో తెలుగుదేశం పార్టీ నుంచి వచ్చిన వారికి పదవులు కట్టబెట్టారని, ఉద్యమ కాలం నుంచి తనతో వెన్నంటి ఉన్నవారికి పదవులు ఇవ్వలేదన్న విమర్శలు ఎదుర్కొంటున్నారు. విపక్షాలు కూడా తెలంగాణ ద్రోహులకు పదవులు కట్టబెట్టారని తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నాయి. దీంతో కేసీఆర్ ఆ విమర్శల నుంచి తప్పించుకోవడానికి టీడీపీ నుంచి వచ్చిన నేతలను ఈసారి విస్తరణలో పక్కన పెట్టాలని భావిస్తున్నట్లు తెలియవచ్చింది.కేసీఆర్ మంత్రి వర్గంలో 2014లో తెలుగుదేశం పార్టీ నుంచి వచ్చిన ఎర్రబెల్లి దయాకర్ రావు, మల్లారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, గంగుల కమలాకర్, సత్యవతి రాథోడ్ తదితరులున్నారు. వీరిలో ఎక్కువ మందిని తప్పించే అవకాశాలున్నాయి. తెలుగుదేశం పార్టీ నుంచి నేరుగా టీఆర్ఎస్ లో చేరి యాక్టివ్ గా ఉన్నప్పటికీ రానున్న ఎన్నికల దృష్ట్యా వీరిలో కొందరికి ఉద్వాసన చెప్పే అవకాశాలు స్పష్టంగా కన్పిస్తున్నాయి.కాంగ్రెస్ నుంచి వచ్చిన వారికి కూడా మంత్రి పదవులు కేసీఆర్ ఇచ్చారు. సబితా ఇంద్రారెడ్డి, పువ్వాడ అజయ్ వంటి వారు ఉన్నప్పటికీ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రం ఇవ్వడంతో వారికి ఇబ్బంది లేదని అంటున్నారు. టీడీపీ నుంచి వచ్చిన మంత్రులు వచ్చే విస్తరణలో డేంజర్ జోన్ లోనే ఉన్నట్లు కనపడుతుంది. ముఖ్యంగా మల్లారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు లాంటి నేతలను తప్పించే అవకాశాలు ఎక్కువగా కన్పిస్తున్నాయి.

# ఇక కరెంట్ చార్జింగ్ స్టేషన్లు..




హైదరాబాద్,నవంబర్ 10 ప్రజాపాలన ప్రతినిధి: కరెంటు బండ్లకు గిరాకీ పెరుగుతుండటంతో ఈవీ ఇన్‌ఫ్రా సెక్టార్‌లో అవకాశాలను అందిపుచ్చుకోవడానికి కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు (సీపీఎస్సీలు), ప్రైవేట్ కంపెనీలు ఏర్పాట్లను స్పీడప్ చేశాయి. దేశమంతటా ఎలక్ట్రిక్ వెహికల్ (ఈవీ) చార్జింగ్ స్టేషన్ల నిర్మాణాలను మొదలుపెట్టాయి. ఈవీ ఇన్?ఫ్రా పెరగడం వల్ల దేశమంతటా కరెంటు బండ్ల కొనుగోళ్లు మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. పెరుగుతున్న కాలుష్యాన్ని అదుపు చేయడం, పెట్రో ప్రొడక్టుల వాడకాన్ని తగ్గించడంలో భాగంగా ప్రభుత్వం ఈవీలను ఎంకరేజ్ చేస్తోంది. అందుకే ప్రభుత్వరంగ ఇంధన సంస్థలు ఐఓసీఎల్, హెచ్‌పీసీఎల్,ఎన్టీపీసీతోపాటు టాటా పవర్ రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి ప్రైవేట్ సంస్థలూ ఈవీ ఇన్‌ఫ్రా భారీగా ఇన్వెస్ట్ చేస్తున్నాయి. ఈ కంపెనీలన్నీ వచ్చే మూడేళ్లలో ఐదు వేల ఈవీ చార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తాయి. రాబోయే మూడేళ్లలో 10 వేల ఈవీ చార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తామని ఐఓసీ ఇటీవల ప్రకటించింది. తాము కూడా మూడేళ్లలో ఐదు వేల చార్జింగ్ స్టేషన్లను నిర్మిస్తామని హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ (హెచ్‌పీసీఎల్) తాజాగా ప్రకటించింది. ఈ విషయమై బ్లూమ్‌బర్గ్ న్యూ ఎనర్జీ ఫైనాన్స్ (బీఎన్ఈఎఫ్) ఎగ్జిక్యూటివ్ ఒకరు మాట్లాడుతూ చాలా మంది రిటైలర్లు ఇప్పటికే ఉన్న తమ అవుట్‌లెట్లలో ప్రైవేట్ కంపెనీలకు స్థలాలను ఇచ్చి చార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయిస్తున్నారని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఐఓసీకి 448 చార్జింగ్ స్టేషన్లు, 30 బ్యాటరీ మార్పిడి స్టేషన్లు ఉన్నాయి. ఈవీ చార్జర్లను ఏర్పాటు చేయడానికి టాటా పవర్, ఎన్టీపీసీ, ఫోర్టమ్, హ్యుందాయ్, టెక్ మహీంద్రా, భెల్, ఓలా వంటి అనేక సంస్థలతో కలిసి పనిచేశామని ఈ కంపెనీ తెలిపింది. హెచ్‌పీసీఎల్ తన పెట్రోల్ పంపుల వద్ద ఈవీ చార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయడానికి టాటా పవర్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. టాటా పవర్ ప్రస్తుతం 878 పబ్లిక్ ఈవీ చార్జింగ్ పాయింట్లను నడుపుతోంది. 2025 ఆర్థిక సంవత్సరం చివరి నాటికి లక్ష కంటే ఎక్కువ చార్జింగ్ పాయింట్లను అందుబాటులోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కంపెనీ హోమ్ చార్జింగ్, పబ్లిక్ చార్జింగ్, ఫ్లీట్ చార్జింగ్ సేవలను అందిస్తోంది. ఇండియాలోనే టాప్ ఈవీ చార్జింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీగా ఎదగాలని రిలయన్స్ ఇండస్ట్రీస్ భావిస్తోంది. ఈ కంపెనీ ఇటీవల బ్రిటిష్ పెట్రోలియంతో కలిసి జాయింట్ వెంచర్ ఏర్పాట్లు చేసింది. జియో?బీపీ బంకుల్లో ఈవీ చార్జింగ్ స్టేషన్లు, బ్యాటరీల నెట్‌వర్క్‌ను కూడా ఏర్పాటు చేస్తామని తెలిపింది. దేశవ్యాప్తంగా 400 ఈవీ చార్జర్లను ఏర్పాటు చేస్తామని మరో సీపీఎస్?ఈ ఎన్టీపీసీ తెలిపింది. ఈ ఆర్థిక సంవత్సరం చివరి నాటికి, ఎన్టీపీసీ 142 ఈవీ చార్జింగ్ స్టేషన్లను అందుబాటులోకి తెస్తుంది. దీని అనుబంధ సంస్థ ఎన్టీపీసీ విద్యుత్ వ్యాపార్ నిగమ్‌ఎల్ (ఎన్వీవీఎన్) 'ఫేమ్' పథకం కింద ఎనిమిది నగరాల్లో 204 ఈవీ చార్జింగ్ స్టేషన్లను నిర్మించనుంది. తమ రాష్ట్రంలోని హైవేలపై ఈవీ చార్జింగ్ మౌలిక సదుపాయాలను నిర్మించడానికి ఎన్వీవీఎన్ మహారాష్ట్రతో ఒక అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది. హైదరాబాద్? కంపెనీ విశాకగ్రూపుకు చెందిన ఆటమ్? కూడా దేశమంతటా సోలార్? పవర్? చార్జింగ్? స్టేషన్లను ఏర్పాటు చేస్తోందియూబీఎస్ ఎనలిస్టుల అంచనాల ప్రకారం, 2026 ఆర్థిక సంవత్సరం నాటికి మొత్తం టూవీలర్ అమ్మకాల్లో ఎలక్ట్రిక్ టూవీలర్ల వాటా దాదాపు 10 శాతం ఉంటుంది. 2026 ఆర్థిక సంవత్సరం నాటికి త్రీ-వీలర్ అమ్మకాల్లో 43శాతం ఎలక్ట్రిక్ వేరియంట్లు ఉంటాయి. టాటా పవర్ స్టడీ ప్రకారం, 2026 ఆర్థిక సంవత్సరం నాటికి 14.3 మిలియన్ ఎలక్ట్రిక్ వెహికల్స్ రోడ్లపైకి రానున్నాయి. 2030 నాటికి కనీసం 30శాతం కొత్త వెహికల్స్ అమ్మకాలు ఎలక్ట్రిక్‌వి ఉంటాయని అంచనా. ఫాస్టర్ అడాప్షన్ అండ్ మాన్యుఫాక్చరింగ్ ఆఫ్ హైబ్రిడ్ అండ్ ఎలక్ట్రికల్ వెహికల్ (ఫేమ్) పథకాన్ని విజయవంతంగా అమలు చేయడం వల్ల ఈవీలు పెరుగుతాయని నీతి ఆయోగ్ చెబుతోంది. ఈవీలు కొన్న వారికి కేంద్రం ఫేమ్ ద్వారా రాయితీలు ఇస్తోంది. పలు రాష్ట్రాలు రిజిస్ట్రేషన్ ఫీజుల ను మాఫీ చేయడంతోపాటు అదనంగా రాయితీలనూ ఇస్తున్నాయి.

# ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ పేరుతో వసూళ్లు!

రాజమండ్రి, నవంబర్ 10, :పట్టాల రిజిస్ట్రేషన్ పేరుతో ప్రభుత్వం ప్రజల భారాలు మోపేందుకు సిద్ధమైంది. ఎప్పుడో 30 ఏళ్ల క్రితం ఇచ్చిన పట్టాలకు ఇప్పుడు డబ్బులు కట్టాలంటూ ఆదాయ సముపార్జన కార్యక్రమాన్ని మొదలుపెట్టింది. దీని ద్వారా డిసెంబర్లోపు రాష్ట్రప్రభుత్వం సుమారు రూ.4,500 కోట్ల నుంచి రూ.8,000 కోట్ల వరకూ వసూలు చేయాలని లక్ష్యంగా నిర్ణయించింది. దీంతో వాలంటీర్లు యజమానులను ఒత్తిడి చేస్తున్నారు. గతంలో రిజిస్ట్రేషన్ పూర్తయిన వారూ వన్‌టైం సెటిల్మెంట్ కింద డబ్బులు కట్టాల్సిందేనని నోటీసులు ఇస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1983 నుండి 2011 మధ్యకాలంలో పేదలకు ఇళ్లు నిర్మించి ఇచ్చారు. సబ్సిడీలోను ప్రభుత్వమే ఇస్తోంది. అనంతరం వాటిని మాఫీ చేయడమో, లేక ప్రభుత్వ హామీ మేరకు ఎన్నికల సమయంలో వదిలేయడమో జరుగుతోంది. ఇలాంటి పట్టాలు పొందిన వారు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 40 లక్షల మంది వరకూ ఉన్నారు. 2011 ముందు వరకూ కేటాయించిన ఇళ్లు, పట్టాలకు సంబంధించి బ్యాంకుల్లో బకాయి ఉన్న వారు వన్‌టైం సెటిల్‌మెంట్ కింద కొంత మొత్తాన్ని చెల్లిస్తే బకాయి రద్దు చేసి కొత్త పట్టాలు ఇస్తామని ఇటీవల వైసిపి ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు గ్రామీణ ప్రాంతాల్లో సొంత దారులకు (ఒరిజినల్ ఎలాటీ) పదివేలు, చేతులు మారిన వారికి రూ.20 వేలు చొప్పున నిర్ణయించారు. మున్సిపాలి టీల్లో కేటాయించిన వ్యక్తే ఉంటే రూ.15 వేలు, చేతులు మారితే రూ.30 వేలు, కార్పొరేషన్లలో అయితే రూ.20 వేలు, మరొకరి చేతుల్లోకి వెళితే రూ.40 వేలు చొప్పున ఫీజు నిర్ణయించారు. అసెస్మెంట్ల ప్రకారం ఈ మొత్తం రూ.8000 వేల కోట్ల వరకూ అవుతుంది. ప్రసుత్తం రాష్ట్రంలో ఉన్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో శివారు ప్రాంతాలన్నీ దాదాపు బకాయిలున్న ఇళ్లే ఉన్నాయి. వాస్తవంగా పట్టణాలు, మున్సిపాలిటీలు, గ్రామీణ ప్రాంతాల్లో కొంతవరకూ సొంత దారులు చేతుల్లోనే ఉన్నా ఎక్కువశాతం చేతులు మారిపోయాయి. ఇప్పుడు వారందరూ డబ్బు చెల్లించా ల్సిందే. విజయవాడ లాంటి కార్పొరేషన్లలో గతంలో వామ పక్ష కార్పొరేటర్ల ఆందోళనల మేరకు పట్టాలకు రిజిస్ట్రేషన్లు కూడా పూర్తిచేశారు. సొంత ఆస్తిగా మార్చేశారు. ఇప్పుడు వాటికి కూడా నోటీసులు జారీచేస్తున్నారు. రిజిస్ట్రేషన్లు చేయడం మంచిదే అయినప్పటికీ ఆ పేరుతో భారీ ఎత్తున వసూళ్లకు దిగడం పేదలపై పనుభారం వేయడమే అవు తుంది. కరోనాలో పనులు లేక ప్రజలు ఇబ్బందులు పడు తుంటే ఇంత పెద్దమొత్తంలో ఫీజులు నిర్ణయించడం సరి కాదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒకసారి రిజిస్ట్రేషన్ పూర్తయిన వారు కూడా పాత బకాయిలు కట్టాల్సిందేనని ప్రభుత్వాధికారులు ఒత్తిడి చేస్తున్నారు. విజయవాడ లాంటి నగరంలో పాయకాపురం, శాంతినగర్, ఎల్‌బిఎస్‌నగర్, రాజీవ్‌నగర్, కండ్రికలో ఇళ్లన్నీ ప్రభుత్వం నిర్మించి ఇచ్చినవే. వాటి నుండి ఇప్పుడు డబ్బులు వసూలు చేస్తున్నారు. అదే సమయంలో జిప్లస్ 3 పద్ధతిలో కట్టిన ఇళ్లకు సంబంధించి బ్యాంకులు లోన్లు మంజూరు చేశాయి. వీటికి వన్‌టైం సెటిల్‌మెంట్ సాధ్యపడదని కార్పొరేషన్ అధికారులు చెబుతున్నారు. కండ్రికలో 2002లో నరసింహారావు అనే వ్యక్తి ఇళ్లు నిర్మించుకోగా ఇప్పుడు లోను ఉందని, ఇంటికి రూ.20 వేలు చెల్లించాలని నోటీసులు ఇచ్చారు. డిసెంబర్ లోపు డబ్బులు చెల్లించాల్సిందేనని 1997లోనే ఇల్లు నిర్మించుకున్న శివనాగరాజుకూ నోటీసు ఇచ్చారు.పట్టణ ప్రాంతాల్లో ఇళ్ల పట్టాలకు రిజిస్ట్రేషన్లు చేయడం మంచిదేనని, అదే సమయంలో వేలల్లో ఫీజులు నిర్ణయిం చడం ఎంతవరకూ సమంజసమని పట్టణ పౌర సంఘాల సమాఖ్య కన్వీనర్ సిహెచ్.బాబూరావు ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఉచితంగా అందరికీ పట్టాలు ఇస్తామని చెప్పి ఇప్పు డు ఇళ్ల పంపిణీనీ ఖజానా నింపుకునే కార్యక్రమంగా చేయ డం సరైన పద్ధతి కాదన్నారు. వాలంటీర్లు ఇంటింటికీ తిరిగి నోటీసులు ఇస్తూ వారం రోజుల్లో కట్టకపోతే జప్తు చేస్తామని బెదిరిస్తున్నారని తెలిపారు. పట్టాలు లేనివారికి నామ మాత్రపు ధరకు ఇస్తే ఇబ్బంది లేదని, ఉన్నవారిని కూడా బెది రించడం ఏమిటని ప్రశ్నించారు. ఇటీవల కాలంలో బహుళ అంతస్తుల పద్ధతిలో ఇళ్లు నిర్మించి ఇచ్చారని, వారికి మాత్రం ఈ పథకం వర్తింపజేయడం లేదని, వారిని కూడా ఈ పథకం లో చేర్చి తక్కువ ధరకు రిజిస్ట్రేషన్ చేయాలని కోరారు.

# ఏపీలో మూడో పార్టీ అవసరమా..

విజయవాడ, నవంబర్ 10, :ఆంధ్రప్రదేశ్ లో జరిగే రాజకీయ పరిణామాలను చూస్తుంటే ఇద్దరిలో ఎవరికీ ఎవరు తక్కువ కాదు అనిపిస్తుంది. చంద్రబాబు రాష్ట్రానికి చేసింది ఏమీ లేదు. అమరావతి పేరు చెప్పి అబద్ధాలతో ఐదేళ్లు కాలం గడిపేశారు. తీరా ఎన్నికలు వచ్చే సరికి తాయిలాలు ఇచ్చినా ఫలం దక్కలేదు. ఇక జగన్ కూడా ముఖ్యమంత్రి అయి రెండున్నరేళ్లవుతున్నా సంక్షేమ పథకాల పేరిట ప్రజలకు డబ్బులు పంచి పెట్టడమే తప్ప అభివృద్ధిని పక్కన పెట్టేశారు. అన్ని వర్గాల్లో క్రమంగా జగన్ ప్రభుత్వంపై వ్యతిరేకత ప్రారంభమయింది.ఇద్దరు నేతల పోకడలను చూసిన ప్రజలు ప్రత్యామ్నాయం కోరుకుంటున్నారనే అనుకోవాలి. అయితే అది పవన్ కల్యాణ్ రూపంలో మాత్రం కాదు. మరో రూపంలో ఏదైనా బలమైన ప్రత్యామ్నాయం వస్తే ఏపీలో ప్రజలు ఖచ్చితంగా అటువైపు మొగ్గు చూపే అవకాశముంది. జగన్, చంద్రబాబు?ఈ ఇద్దరిలో ఎవరు అధికారంలో ఉన్నా ఏపీ అభివృద్ధి జరగదనేది వాస్తవం. ఇద్దరూ పరమ శత్రువులుగానే చూసుకుంటే రాజకీయ అణిచివేతలకే ప్రాధాన్యత ఇస్తారు.చంద్రబాబు ఏమీ శుద్ధపూస కాదు. ఆయన అధికారంలో ఉన్నప్పుడు జగన్ ను ప్రతిపక్షంగా గుర్తించలేదు. అసెంబ్లీలో సయితం వైసీపీ నేతల నోళ్లు నొక్కేశారు. అఖిలపక్ష సమావేశం అనేది బీజేపీతో కలసి ఉన్నంతకాలం జరపలేదు. 23 మంది ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకుని జగన్ ను బలహీనం చేయాలనే చూశారు. ఐదేళ్ల పాటు చంద్రబాబు చేసింది ఏమైనా ఉందా? అంటే జగన్ బలపడకూడదనే. వైసీపీ ఎమ్మెల్యేలకు నిధులు ఇవ్వకుండా, నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జిలకు బాధ్యతలను అప్పగించారు.ఇక ఇప్పుడు జగన్ కూడా అంతే. చంద్రబాబును అసలు ప్రతిపక్ష నేతగా గుర్తించడం లేదు. టీడీపీని లేకుండా చేయడమే ఆయన పనిగా పెట్టుకున్నారు. టీడీపీ ఆర్థిక మూలాలపై దెబ్బకొట్టారు. ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారు. న్యాయస్థానాల ద్వారా టీడీపీ అడ్డుకుంటుందని ఆరోపణలు చేస్తున్న వైసీపీ గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆళ్ల రామకృష్ణారెడ్డి, విజయసాయిరెడ్డి కేసులు గుర్తు లేదా? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. జగన్ అభివృద్ధికంటే టీడీపీని అణగదొక్కడంపైనే ఫోకస్ పెట్టారు. సో.. ఇద్దరిలో ఎవరిపైనా జాలి పడాల్సిన, సానుభూతి కురిపించాల్సిన అవసరం లేదు. దీంతో ఏపీ ప్రజలు ప్రత్యామ్నాయాన్ని కోరుకుంటున్నారు. మరి బలమైన మూడో ప్రత్యామ్నాయం వచ్చే వరకూ ఏపీకి పట్టిన గ్రహణం వీడదన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

# బెజవాడ లెక్కలు సరిచేయరా...?




విజయవాడ, నవంబర్ 10,:తెలుగుదేశం పార్టీ అధికారంలో లేకపోయినా అంతర్గత కుమ్ములాటలో మాత్రం ముందుందనే చెప్పాలి. బెజవాడ టీడీపీ ఎప్పుడూ కలసికట్టుగా లేదు. టీడీపీలోనే రెండు సామాజికవర్గాలుగా విడిపోవడం ఆ పార్టీ మరింత బలహీనమవుతుందని చెప్పడానికి ఏమాత్రం సందేహం అవసరం లేదు. బెజవాడలో టీడీపీకి స్ట్రాంగ్ హోల్డ్ ఉంది. ఒకప్పుడు బెజవాడలో కమ్యునిస్టుల ఆధిపత్యం కొనసాగేది. కానీ తర్వాత అది టీడీపీకి డైవర్ట్ అయింది.2019 ఎన్నికల్లోనూ టీడీపీ విజయవాడ తూర్పు నియోజకరవర్గంతో పాటు పార్లమెంటు స్థానాన్ని గెలుచుకోవడానికి బెజవాడలో టీడీపీ బలాన్ని చెప్పకనే చెప్పింది. అయితే అధికారం కోల్పోయిన తర్వాత కలసి కట్టుగా ఉండాల్సిన బెజవాడ నేతలు కట్టుతప్పుతున్నారు. కేశినేని వర్సెస్ బెజవాడ నేతలుగా సీన్ మారిపోయింది. కార్పొరేషన్ ఎన్నికల్లోనే ఈ విభేదాలు బయటపడినా విజయవాడ టీడీపీ కమిటీ నియామకం మరోసారి అసంతృప్తులను రాజేసింది.బెజవాడ పట్టణంపై బుద్దా వెంకన్న, బొండా ఉమ లదే ఆధిపత్యం. వీరికే ఎక్కువ చంద్రబాబు ప్రాధాన్యత ఇచ్చారు. కార్పొరేషన్ ఎన్నికల్లో కేశినేని నాని కుమార్తె శ్వేత ను మేయర్ అభ్యర్థిగా ప్రకటించడంతో విభేదాలు మరింత ముదిరాయి. నిధులు ఖర్చు పెట్టుకుంటారనే కేశినేనికి చంద్రబాబు ఆఫర్ ఇచ్చారు. ఎన్నికల్లో రెండు వర్గాల మధ్య మాటల యుద్ధం ముదరడంతో కేశినేని నాని సైలెంట్ అయ్యారు. అయితే తిరిగి చంద్రబాబు కేశినేని నానికి ప్రాధాన్యత ఇవ్వడం ప్రారంభించారు.టీడీపీ బెజవాడ కమిటీలో నాని వర్గీయులకు చంద్రబాబు పెద్ద పీట వేశారు. దీంతో బుద్దా, బొండా వర్గాలు రగిలిపోతున్నాయి. అయితే ఇప్పుడు అసంతృప్తిని వ్యక్తం చేసినా ఫలితం లేదు. అసలే పార్టీ కష్టాల్లో ఉంది. ఈ పరిస్థితుల్లో చంద్రబాబును చికాకు పెడితే అసలుకే ఎసరు వస్తుంది. అందుకే ప్రస్తుతానికి అసంతృప్తిని వారు అణుచుకున్నారు. సమయం వచ్చినప్పుడు తమ తడాఖా చూపించాలన్న ధోరణిలో బెజవాడ నేతలున్నారు. మొత్తం మీద బెజవాడ టీడీపీ బాగుపడే అవకాశాలు లేవు.

# లేటెస్ట్.."అఖండ" మాస్ ట్రైలర్ కి డేట్ ఫిక్స్.?

నందమూరి నటసింహం నందమూరి బాలకృష్ణ హీరోగా దర్శకుడు బోయపాటి శ్రీనుతో చేసిన లేటెస్ట్ సినిమా "అఖండ". వీరిద్దరి నుంచి ఆల్రెడీ రెండు భారీ హిట్స్ ఉండడంతో ఈ హ్యాట్రిక్ సినిమాపై కూడా భారీ అంచనాలు ఉన్నాయి. ముఖ్యంగా మాస్ లో విపరీతమైన అంచనాలు నెలకొల్పుకున్న ఈ చిత్రం రిలీజ్ పై గత కొంత కాలం నుంచి టాక్ వినిపిస్తూనే ఉంది..అలా ఈ సినిమా డిసెంబర్ కి ఫిక్స్ అయ్యింది అని బజ్ వినిపిస్తుండగా ఈ సినిమా మాస్ ట్రైలర్ కట్ పై లేటెస్ట్ ఇన్ఫో వినిపిస్తుంది. చిత్ర యూనిట్ ఆల్రెడీ ఈ సినిమా మాస్ ట్రైలర్ కట్ పై వర్క్ చేస్తున్నారట. అంతేకాకుండా ఈ నవంబర్ 15న రిలీజ్ చేస్తారని గాసిప్స్ వినిపిస్తున్నాయి. మరి దీనిపై మరింత క్లారిటీ రావాల్సి ఉంది. ఇక ఈ భారీ సినిమాకి థమన్ సంగీతం అందిస్తుండగా ద్వారకా క్రియేషన్స్ వారు భారీ బడ్జెట్ తో నిర్మాణం వహించారు.

# కొత్త రికార్డ్ సృష్టించిన సూర్య 'జై భీమ్' మూవీ..!




తమిళ స్టార్ హీరో సూర్య హీరోగా టి.జె.జ్ఞానవేల్ దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా 'జై భీమ్'. ఈ నెల 2వ తేదిన అమెజాన్ ఓటీటీలో విడుదలైన ఈ సినిమా అందరి ప్రశంసలు అందుకుంది. అయితే తాజాగా ఈ సినిమా ఓ సరికొత్త రికార్డును సృష్టించింది. ప్రముఖ మూవీ రేటింగ్ సంస్థ ఐఎండీబీ సినిమాల జాబితాలో 'జై భీమ్' టాప్-1 స్థానాన్ని కైవసం చేసుకుంది.అయితే 53 వేలకు పైగా ఓట్లతో 9.6 రేటింగ్‌తో జై భీమ్ సినిమా మొదటి స్థానంలో నిలిచింది. కాగా ఇప్పటివరకు తొలిస్థానంలో 1994లో విడుదలైన "ది షాషాంక్ రిడంప్షన్" ఉండగా ఇప్పుడు ఆ సినిమాను రెండో స్థానానికి నెట్టిన%న% 'జై భీమ్' తొలి స్థానాన్ని దక్కించుకుంది.

# నీతో ఉంటే జీవితం బాగుంటుంది: పాయల్



ఆర్ఎక్స్ 100 సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయిన ముద్దుగుమ్మ పాయల్ రాజ్ పూత్ టాలీవుడ్ లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా చిన్న సినిమాలను చేస్తోంది. వరుసగా ఈ అమ్మడు కమిట్ అవుతున్న సినిమాలతో ఈమె క్రేజ్ మరింతగా పెరుగుతూనే ఉంది. పెద్ద ఎత్తున ఈ అమ్మడికి వస్తున్న ఆఫర్లు ఆమెను ముందు ముందు స్టార్ హీరోయిన్ గా నిలపడం ఖాయం అంటూ అభిమానులు నమ్మకంగా చెబుతున్నారు. కేవలం సినిమాల్లో హీరోయిన్ గా మాత్రమే కాకుండా ఐటెం సాంగ్స్ చేయడంతో పాటు వెబ్ సిరీస్ లు.. వెబ్ మూవీస్ కూడా చేసేందుకు సిద్దం అవుతున్న ఈ అమ్మడు ముందు ముందు మరెన్ని వైవిధ్యభరిత పాత్రలతో ఆకట్టుకుంటుందో అనేది చూడాలి. ఇక ఈ అమ్మడు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. తాజాగా ఒక ఫొటోను షేర్ చేసి నీతో ఉంటే జీవితం చాలా ఆనందంగా ఉంటుంది.. ఎప్పుడు నీతోనే ఉంటే బాగుంటుంది అనేలా కామెంట్ పెట్టింది.పాయల్ షేర్ చేసిన ఫొటోలు ఒక పెట్ డాగ్ తో ఉన్నాయి. ఆ పెట్ డాగ్ ను ఎంతో ఆప్యాయంగా గుండెలకు హత్తుకుని దానికి ముద్దులు పెడుతూ తన ప్రేమను కురిపిస్తుంది. సెలబ్రెటీలు పెట్ డాగ్స్ ను కలిగి ఉండటం చాలా కామన్ విషయం. అవి వారికి స్ట్రెస్ బస్టర్స్ గా పని చేస్తాయని అంటారు. పని ఒత్తిడి ఇతర విషయాల్లో ఒత్తిడితో ఉన్న వారు ఖచ్చితంగా ఇలాంటి పెట్ డాగ్స్ ను కలిగి ఉంటే చాలా రిలాక్స్ గా అనిపిస్తుందని కొందరు విశ్లేషకులు అంటున్నారు. పాయల్ రాజ్ పూత్ తన పెట్ డాగ్ ను చాలా ముద్దు చేస్తుంది. ఆ డాగ్ ను చూసిన వెంటనే ఒత్తిడి అంతా కూడా మాయం అవుతుందని చెబుతూ ఉంటుంది. ప్రతి చోట కూడా తనకు రిలాక్స్ ను కలిగించడంలో తన లిల్ మ్యాన్ ఉండాల్సిందే అంటూ పాయల్ చెబుతూ ఉంటుంది.పాయల్ హీరోయిన్ గా వరుసగా సినిమాలు రూపొందుతున్నాయి. వెంకీ మామ సినిమాలో వెంకటేష్ కు జోడీగా నటించిన ఈ అమ్మడు ఆ తర్వాత సీనియర్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలను దక్కించుకుంటుంది. వచ్చిన ప్రతి ఒక్క ఆఫర్ ను సద్వినియోగం చేసుకుంటూ ఉన్న ఈ అమ్మడు మంచి కెరీర్ ను కలిగి ఉందని విశ్లేషకులు అభిప్రాయ పడేలా చేస్తోంది. వెబ్ సిరీస్ తో పాటు అన్ని ఫార్మట్ లకు ఈమె ఫిజిక్ సూపర్ గా సెట్ అవుతుందని మరోసారి నిరూపితం అయ్యింది. అందంతో పాటు మంచి నటన ప్రతిభ ఉన్న పాయల్ రాజ్ పూత్ ను ముందు ముందు మరిన్ని మంచి పాత్రల్లో చూడటంతో పాటు ఆమె అందాల విందును వెండి తెరపై మరియు ఇతర ప్లాట్ ఫామ్స్ పై కూడా చూడబోతున్నామని అంటున్నారు.

# "భీమ్లా నాయక్" లో పవన్ రోల్ కి సంబంధించి ఆసక్తికర నిజం.!




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రస్తుతం తన సాలిడ్ మాస్ ఎంటర్టైనర్ చిత్రం "భీమ్లా నాయక్" చేస్తున్న సంగతి తెలిసిందే. మాస్ ఆడియెన్స్ లో సెపరేట్ అంచనాలు నెలకొల్పుకున్నా ఈ చిత్రంపై ఇప్పుడు ఓ ఇంట్రెస్టింగ్ ఫ్యాక్ట్ తెలుస్తుంది. పవన్ కళ్యాణ్ కి బయట ఏ స్థాయి అభిమాన ఆదరణ ఉందో అందరికీ తెలుసు. అలానే పవన్ కి కూడా తన అభిమానుల పట్ల అపారమైన గౌరవం కూడా ఉంది.ఇప్పుడు దీనికి సంబంధించిన నిజమే తెలుస్తుంది. ఆ మధ్య తెనాలి నుంచి పవన్ వద్దకు వచ్చిన చెప్పులు కొట్టుకునే సాధారణ అభిమాని కొన్ని జతల చెప్పులను తాను తయారు చేసినవి పవన్ కి ఇవ్వడం జరిగింది. మరి వాటినే పవన్ కళ్యాణ్ భీమ్లా నాయక్ సినిమాలో ఇప్పటి వరకు వాడారట. దీనితో పవన్ పై వారి అభిమానులకి మరింత గౌరవం పెరిగినట్టు అయ్యింది.

# ఆ మిస్టేక్ పట్టుకున్న ఆడియెన్స్..!




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం పుష్ప. ఈ చిత్రం రెండు భాగాలుగా విడుదల కానుంది. పుష్ప ది రైజ్ పేరిట ఈ చిత్రం డిసెంబర్ 17 వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా విడుదల కాబోతుంది. ఈ చిత్రం పాన్ ఇండియా మూవీ గా ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ చిత్రం నుండి ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, విడియోలు, పాటలు సినిమా పై భారీ అంచనాలను పెంచేశాయి.తాజాగా ఈ చిత్రం నుండి అనసూయ పాత్ర కి సంబంధించిన ఫస్ట్ లుక్ విడుదల అయ్యింది. అనసూయ లుక్ కి సూపర్ రెస్పాన్స్ వస్తోంది. సుకుమార్ సినిమాల్లో అనసూయ నటన కి ప్రాముఖ్యత ఉన్న పాత్రలు చేస్తున్నారు. నిన్న అనసూయ పాత్ర కి సంబంధించి పోస్టర్ ను విడుదల చేసిన సంగతి అందరికీ తెలిసిందే.నిన్న పోస్టర్ లో ద్రాక్షాయిని గా ఉండగా, నేడు దాక్షాయణి అని ఉంది. ఈ మిస్టేక్ ను ఆడియెన్స్ గమనించడం జరిగింది. ఇప్పుడు ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ గా మారుతోంది. అల్లు అర్జున్ సరసన ఈ చిత్రం లో రష్మీక హీరోయిన్ గా నటిస్తుండగా, ఫాహద్ ఫజిల్ మరియు సునీల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం దేవిశ్రీప్రసాద్ అందిస్తున్నారు.

# సర్కారు వారి పాట లో కీర్తి సురేష్ వయోలిన్ ప్లే



సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా పరశురామ్ దర్శకత్వంలో రూపొందుతున్న సర్కారు వారి పాట చిత్రీకరణ ముగింపు దశకు వచ్చింది. చివరి షెడ్యూల్ ను హైదరాబాద్ లో ఇటీవలే ప్రారంభించారు. పెద్ద ఎత్తున అంచనాలున్న ఈ సినిమాలో మహేష్ బాబుకు జోడీగా కీర్తి సురేష్ నటించడం తో అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. మహానటి తర్వాత కీర్తి సురేష్ క్రేజ్ అమాంతం పెరిగింది. మల్టీ ట్యాలెంట్ అంటూ కీర్తి సురేష్ నిరూపించుకునేందుకు నటించడంతో పాటు తన డబ్బింగ్ తానే చెప్పుకోవడం ఇంకా తనకు ఇష్టమైన వయోలిన్ ను చాలా చక్కగా వాయించగలదు. అద్భుతమైన మ్యూజీషియన్ కీర్తి సురేష్ అంటూ ఆమె సన్నిహితులు అంటూ ఉంటారు. ఆమె పలు వయోలిన్ వీడియోలను సోషల్ మీడియా ద్వారా షేర్ చేసింది.సర్కారు వారి పాట సినిమాలో కీర్తి సురేష్ తో ఒక పాట పాడించవచ్చు కదా అంటూ చాలా మంది అభిమానులు థమన్ ను అడుగుతున్నాడట. హీరోలతో పాటలు పాడించడంలో థమన్ స్పెషలిస్ట్. అందుకే హీరోయిన్ కీర్తి సురేష్ తో కూడా పాట పాడించాలని అభిమానులు కోరుకుంటున్నారు. అయితే అభిమానుల కోరిక ఇప్పుడు నెరవేరడం లేదు. కాని థమన్ చాలా ఆసక్తికర విషయాన్ని వెల్లడించాడు. సర్కారు వారి పాట సినిమాలో కీర్తి సురేష్ పాట పాడుతుందా అంటూ ఒక వ్యక్తి ట్విట్టర్ లో అడిగిన ప్రశ్నకు గాను థమన్ సమాధానంగా పాట అయితే పాడటం లేదు కాని వయోలిన్ వాయిస్తుంది అంటూ చెప్పుకొచ్చాడు. కీర్తి సురేష్ వయోలిన్ ను అభిమానులు చూడబోతున్నట్లుగా చెప్పకనే చెప్పాడు.మహేష్ బాబు సర్కారు వారి పాట నుండి ఇప్పటికే కీర్తి సురేష్ లుక్ విడుదల అయ్యింది. చాలా క్యూట్ గా ఆకట్టుకునే విధంగా ఆమె లుక్ ఉందంటూ కామెంట్స్ వచ్చాయి. ముఖ్యంగా మహేష్ బాబు మరియు కీర్తి సురేష్ ల కాంబినేషన్ చాలా క్యూట్ గా ఉందంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. సర్కారు వారి పాట చిత్రీకరణ డిసెంబర్ వరకు పూర్తి చేస్తారని తెలుస్తోంది. సినిమాను సంక్రాంతికి విడుదల చేయాలనుకున్నా కూడా ఆర్ ఆర్ ఆర్ సినిమా వల్ల వాయిదా వేస్తున్నట్లుగా ప్రకటించారు. సమ్మర్ లో విడుదల చేయబోతున్నట్లుగా కొత్త విడుదల తేదీని కూడా ప్రకటించారు. పెద్ద ఎత్తున అంచనాలున్న సర్కారు వారి పాట సినిమా విడుదల కోసం అభిమానులు చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. బ్యాంకింగ్ రంగంలో జరుగుతున్న అవినీతి మరియు ఇతర ఆర్థిక నేరాలకు సంబంధించిన కథను దర్శకుడు పరశురామ్ చాలా ఎంటర్ టైన్మెంట్ స్క్రీన్ ప్లేతో తెరకెక్కిస్తున్నాడు.

# మహేష్ సినిమాలో ప్రభాస్..థమన్ ట్వీట్ వైరల్.!



ఓ స్టార్ హీరో సినిమాలో ఇంకో స్టార్ హీరో ఉన్నాడు అంటేనే ఆ హై వారి అభిమానులని ఎక్కడికో తీసుకెళ్తుంది. మరి ఒకవేళ ఆ వార్త నిజమే అయితే ఇక వాళ్ళ ట్రీట్ కి హద్దే ఉండదు. అయితే ఇదిలా ఉండగా ఇప్పుడు టాలీవుడ్ టాప్ సంగీత దర్శకుడు థమన్ ఓ క్రేజీ మల్టీ స్టారర్ ని సెట్ చెయ్యడం వైరల్ అవుతుంది. సూపర్ స్టార్ మహేష్ బాబు అలాగే పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ లతో లింక్ చేస్తూ థమన్ ఇచ్చిన రిప్లై ఒకటి వైరల్ అవుతుంది. నిన్న రాత్రి థమన్ తన ట్విట్టర్ నుంచి ఓ చాట్ సెషన్ చెయ్యగా అందులో మహేష్ ఫ్యాన్స్ మహేష్ 28వ ప్రాజెక్ట్ కోసం అడగగా మరి దానికి మిస్టేక్ గా పెట్టాడో నిజంగానే ప్రభాస్ ఆ సినిమాలో ఉన్నాడో కానీ ప్రభాస్ అన్నతో త్వరలోనే ఉంటుంది అన్నట్టుగా ఒక రిలేటెడ్ కానీ రిప్లై ని ఇచ్చాడు. దీనితో ఇది కాస్త మల్టీ స్టారర్ అంటూ ఫన్నీ టాక్ ఓ రేంజ్ లో వైరల్ అవుతుంది. అయితే థమన్ ఇప్పుడు మళ్ళీ దాన్ని గుర్తించి డిలీట్ చెయ్యడం జరిగింది.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at : Unyted Publications, From H.no: #5+-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com